www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| తెలంగాణ TELANGANA | సంపుటి : 1 VOLUME : 1 | సంచిక : 281 ISSUE : 279 | ఆదివారం, మార్చి 08, 2026 THURSDAY, OCTOBER 10, 2024 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాస చారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు : 8 PAGES : 8 | వెల : 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|



## నేపాల్ నూతన ప్రధానిగా బాలేంద్ర షా!

2 లో..





# గణపతీ లొంగిపోండి!

## మిగిలిన మావోయిస్టులంతా జనంలోకి రావాలి

- లొంగిపోయిన వారికి ఇల్లు, ఆరోగ్య భద్రత కార్డు
- ఆత్మగౌరవంతో బతికే వాతావరణం కల్పిస్తాం
- కేసుల ఎత్తివేతపై ఉన్నతస్థాయి కమిటీ వేస్తాం
- తెలంగాణ పునర్నిర్మాణంలో భాగం కండి
- రాజకీయాల్లోకి వస్తే సంతోషం: రేవంత్‌రెడ్డి
- సీఎం ముందు 130 మంది నక్సల్స్ లొంగుబాటు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)- మార్చి 7: అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. లొంగిపోతే ఆయనకు అవసరమైన అన్ని రకాల వైద్య చికిత్సలనూ ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. నక్సలైట్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుభూతితో ఉందని చెప్పారు. వారిపై కేసుల తీవ్రతను పరిశీలించి వేటిని ఎత్తేయవచ్చో నిర్ణయించడానికి ఉన్నత స్థాయి కమిటీని వేస్తున్నట్లు ప్రకటించారు. మావోయిస్టు పార్టీకి చెందిన 130 మంది మావోయిస్టులు శనివారం ముఖ్యమంత్రి సమక్షంలో లొంగిపోయారు. అత్యంత అధునాతనమైన 124 ఆయుధాలు, వేలకొద్దీ తూటాలను పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇంత భారీ ఎత్తున ఆయుధాలతో మావోయిస్టులు లొంగిపోయిన ఘటన దేశంలోనే తొలిసారని అన్నారు. అటు పోలీసులు కానీ, ఇటు మావోయిస్టులు కానీ ప్రాణం కోల్పోవడం తమ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే మావోయిస్టు అగ్రనేత సహా తెలంగాణకు సంబంధించిన మిగిలిన ఏడుగురు మావోయిస్టు నాయకులు లొంగిపోవాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇవ్వడంతోనే మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, రాజిరెడ్డి, దామోదర్, గంగన్న తదితరులు లొంగిపోయారని చెప్పారు. జనజీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టులు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని, వారి కోసం నిమ్స్ లాంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులతో పాటు ఇతర ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స పొందేలా ఆరోగ్య భద్రత కార్డులను ఇస్తామని చెప్పారు.



లొంగిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే, వారి కోరినట్లు వ్యవసాయానికి భూములు ఇవ్వలేమని స్పష్టం చేశారు. లొంగిపోయిన మావోయిస్టులు ఆత్మగౌరవంతో బతికే విధంగా కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల వారు వచ్చినా లొంగుబాటుకు ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. నమ్మిన సిద్ధాంతం పోరాటాలు చేసిన మావోయిస్టులు ఇక ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని, తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. నక్సలైట్ పార్టీలో పనిచేసిన సీతక్క మంత్రి అయ్యారని,

2 లో..



# గ్యాస్ మంట!

- యుద్ధ ప్రభావంతో ప్రజలపై అదనపు భారం
- చమురు ధరలు పెరగడంతో రేట్ల పెంపు అనివార్యం
- వంట గ్యాస్‌పై రూ. 60, కమర్షియల్‌పై రూ.115 వడ్డన
- పెట్రోల్, డీజిల్ ధరలపైనా ప్రభావం..?

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 7: ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధ ప్రభావం ప్రజలపై పెను భారం మోపుతోంది. కొద్ది రోజులుగా ఇరు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా చమురు సరఫరా మందగించడంతో ధరలు పెంచక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. నిల్వలు తగ్గిపోవడంతో కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచు తూ నిర్ణయం తీసుకోగా, ఈ నెల 6వ తేదీ అర్ధరాత్రి నుంచే కొత్త రేట్లు అమల్లోకి వచ్చాయి. యుద్ధం కొనసాగుతుం దని ఇజ్రాయిల్‌కు మద్దతిస్తున్న అమెరికా ప్రకటించడంతో చమురు సరఫరా దీర్ఘకాలిక సమస్యగా మారే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రస్తుతానికి గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.



2 లో..

# నెలాఖరులోగా లక్ష గృహప్రవేశాలు

- అన్ని ఇళ్లకూ చెల్లింపులు పూర్తిచేస్తాం
- గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 7: గ్రామీణ ప్రాంతంలో ఇప్పటి వరకు 3.60 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. ఇందులో లక్ష ఇళ్లకు ఈ నెల 31లోపు గృహప్రవేశాలు జరుగుతాయి అని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం సచివాలయంలో 99 రోజుల కార్యాచరణపై జిల్లా హౌసింగ్ పీడీలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.



2 లో..



2 లో..

# ఫైనల్ ఫైట్

- నేడు భారత్, న్యూజిలాండ్ తుది పోరు
- టైటిల్‌పై కన్నేసిన ఇరు జట్లు
- టీ20 ప్రపంచ కప్ టోర్నీ

అహ్మదాబాద్: ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్‌లో కీలక సమరానికి రంగం సిద్ధమైంది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. నెల రోజుల నుంచి అభిమానులను అలరిస్తున్న పొట్టి ప్రపంచకప్‌లో ఫైనల్ ఫైట్‌కు సమయం ఆసన్నమైంది. మరికొన్ని గంటల వ్యవధిలో ఆతిథ్య భారత్, న్యూజిలాండ్ మధ్య తుది పోరు జరుగనుంది. 20 జట్ల సమాహారంతో



2 లో..

# 16 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- పునరుద్ధరించిన శాసనమండలి నేడు ప్రారంభం
- ఉత్తర్వులు జారీ చేసిన అసెంబ్లీ కార్యదర్శి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)- మార్చి 7: రాష్ట్ర శాసనసభ, శాసనమండలి బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్నాయి. గవర్నర్ ఆదేశాల మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసిన అసెంబ్లీ కార్యదర్శి రెండ్ల తిరుపతి.. 16వ తేదీ ఉదయం 11.45 గంటలకు ఉభయ సభలు ప్రారంభమవుతాయని తెలిపారు. తొలి రోజు శాసనసభ, శాసన మండలి సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఆ మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-227) వార్షిక బడ్జెట్‌ను ఈ నెల 20న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్నది. ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నెల 30 వరకూ సమావేశాలు జరపాలని

సంపుటి : 1 | సంచిక : 281
వార్త వేదిక సూర్య
హైదరాబాద్
ఆదివారం, మార్చి 08, 2026



# గ్యాస్ మంట!

## మొదటి పేజీ తరువాయి

**వంట గ్యాస్‌పై రూ.60 వడ్డన..**

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడంతో వంట గ్యాస్ రేట్ రూ.60 పెరగగా, కమర్షియల్ సిలిండర్ ధర రూ.115 వరకు పెరిగింది. గతంలో రూ.927 ధర ఉ న్న 14 కిలోల వంటగ్యాస్ ప్రస్తుతం పెరిగిన ధరతో కలు పుకొని రూ. 987కు చేరుకుంది. అలాగే ఇంతకు ముందు రూ.2,029గా ఉన్న కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర ప్ర స్తుతం రూ.2,144కు పెరిగింది. పెరిగిన రేట్ల కారణంగా బెంబేలెత్తుతున్నారు. డోర్ డెలివరీ చేసిన పక్షంలో పై ధరలకు అదనంగా మరో రూ.30 చెల్లించుకోవలసి ఉంటుంది.

**ఉజ్వల పథకంపైనా పెంపు..**

వంట గ్యాస్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తు న్న ఉజ్వల పథకంపైనా పెరిగిన ధరలు వర్తించనున్నాయి. గృహావసర సిలిండర్లకు సమానంగా ఉజ్వల పథకానికీ రూ.60 ధరలు పెరిగినట్లు డిస్ట్రిబ్యూటర్లు చెబుతున్నారు. పెరి గిన ధరతో కలిపి మొత్తం రూ.987 పథకం లబ్దిదారులు చెల్లించాల్సి ఉ ండగా, ప్రభుత్వాలు ప్రకటించిన మేరకు సబ్సిడీ తరువాత వారి బ్యాంక్ అకౌంట్లలో జమ కానుంది. కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం సైతం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వంట గ్యాస్‌పై రూ.500 సబ్సిడీ ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే పెరిగిన ధరలతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటిలాగే రూ.500 సబ్సిడీని బ్యాంకుల్లో జమ చేయనుంది.

**పెట్రోల్, డీజిల్ ధరలపైనా ప్రభావం?**

యుద్ధ ప్రభావంతో గ్యాస్ సిలిండర్ ధరలు పెంచిన కేంద్ర ప్రభుత్వం పెట్రో ఉత్పత్తులైన పెట్రోలు, డీజిల్‌పైనా పెంచే అవకాశాలు అధికంగా ఉన్నట్లు ప్రచారం జరుగు తోంది. పెట్రో ఉత్పత్తులపై ధరలు పెరిగితే సామాన్య ప్రజానీకంపై అధనపు భారం పడనుంది. ప్రస్తుతం లీటర్ నార్మల్ పెట్రోలు ధర రూ. 108.48 ఉండగా, పవర్ పెట్రో ల్‌పై రూ. 116.57 ఉంది. అలాగే లీటర్ డీజిల్ ధర రూ. 96.65 ఉ ంది.

# బెంగాల్‌లో రాష్ట్రపతికి అవమానం!

## ప్రొటోకాల్ పాటించని తృణమూల్ సర్కార్

## ‘ఆదివాసీ’ వేదిక మార్పుపై ముర్ము అసంతృప్తి

**న్యూఢిల్లీ:** ఉత్తర బెంగాల్‌లో తాను ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉన్న అంతర్జాతీయ ఆదివాసీ సమావేశానికి అనుమతి నిరాకరించిన పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సంథాల్ సమావేశం వేదికను బిధ్ధానగర్ నుంచి గోషాయ్‌పూర్‌కు మార్చడాన్ని ఆమె ప్రశ్నించారు.

తనపట్ల మమతా బెనర్జీ అసంతృప్తిగా ఉన్నారా అని ప్రశ్నించిన రాష్ట్రపతి.. తనకు స్వాగతం పలికేందుకు మమత కాని, మంత్రులు కాని ఎవరూ రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తన సిలిగురి సందర్శన సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ తనకు కల్పించాల్సిన ప్రొటోకాల్, ఏర్పాట్లలో కూడా లోపాలు జరిగినట్లు వెల్లడించారు. అయితే ఇందుకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ఎలాంటి కోపం లేదని రాష్ట్రపతి అన్నారు. మమతను సోదరిగా ఆమె సంబోధించారు.

**మమతపై మోదీ మండిపాటు**

బెంగాల్‌లో జరిగిన పరిణామాన్ని సిగ్గుచేటు, అసాధారణంగా ప్రధాని మోదీ అభివర్ణించారు. మమత ప్రభుత్వం అన్ని హద్దులను దాటిందని, రాష్ట్రపతికి జరిగిన ఈ అవమానానికి ప్రభుత్వ పాలకులు బాధ్యత వహించాలని మోదీ స్పష్టం చేశారు.

**గౌరవాన్ని తగ్గించుకోవద్దు.. బెంగాల్ సీఎం సూచన**

రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్ పాటించలేదన్న విమర్శలపై బెంగాల్ సీఎం మమత స్పందించారు. రాష్ట్రపతి తన పదవి ఔన్నత్యానికి తగని విధంగా ప్రకటనలు చేయవద్దని అభ్యర్థించారు. ‘మీరు ఒక కులం గురించి నేడు మాట్లాడారు. బెంగాల్‌లోని ఇతర కులాల గురించి మీరు మాట్లాడలేదు. రాజకీయాలు ఎలా చేయాలో మీకు తెలుసు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం మా ప్రభుత్వం చేసిన మీకు వివరిస్తాం’ అని ఆమె తెలిపారు.

# ఎవరి అనుమతి భారత్‌కు అవసరం లేదు

## రష్యా నుంచి చమురు కొనుగోలుపై కేంద్ర ప్రభుత్వం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడానికి అనుమతి కోసం భారత్ ఎప్పుడూ ఏ దేశంపై ఆధారపడలేదని, ఇటీవలి అమెరికా ఆంక్షల మినహాయింపు భారతదేశ ఇంధన విధానాన్ని నిర్ణయించేదిగా కాకుండా కేవలం కొన్ని అడ్డంకులను మాత్రమే తొలగిస్తుందని కేంద్ర ఉన్నతాధికారి ఒకరు శనివారం తెలిపారు. ఇరాన్-అమెరికా యుద్ధం కారణంగా ఏర్పడిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో హొర్ముజ్ జలసంధి వద్ద ఏర్పడిన ప్రతిష్ఠంభనతో భారత్ తాత్కాలికంగా 30 రోజుల పాటు రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవచ్చునని అమెరికా ఉదారంగా ప్రకటించిన క్రమంలో మోదీ ప్రభుత్వంపై విపక్షాలు, నిపుణులు, మేధావుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో సదరు కేంద్ర ఉన్నతాధికారి స్పందిస్తూ భారత్‌కు ఇచ్చిన మినహాయింపుపై విపక్షాల విమర్శలను తిరస్కరించారు. భారత ఇంధన కొనుగోళ్లు జాతీయ ప్రయోజనాలకు అనుకూలంగా ఉంటాయని తెలిపారు. ‘ఎక్కడ చమురు లభ్యమైతే అక్కడి నుంచి భారత్ కొనుగోలు చేస్తుంది. ఇతర దేశాల అనుమతిపై భారత్ ఆధారపడ లేదు’ అని ఆ అధికారి స్పష్టం చేశారు.

# నేపాల్ నూతన ప్రధానిగా బాలేంద్ర షా!



**కాఠ్మాండూ:** నేపాల్‌లో గాయకుడి నుంచి రాజకీయ నాయకుడిగా మారిన బాలేంద్ర షా నేతృత్వంలోని రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (ఆర్ఎస్‌పీ) అధికారం దిశగా దూసుకుపోతున్నది. దేశంలో జెన్ జీ నిరసనలు జరిగి ఓలీ ప్రభుత్వం కూలిపోయిన తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో కొత్త పార్టీ ఆర్ఎస్‌పీ ముందంజలో ఉన్నది. మొత్తం 165 నియోజకవర్గాల్లో 144 స్థానాల ఫలితాలు వెలువడుతుండగా.. అందులో ఆర్ఎస్‌సీ మూడు సీట్లను గెల్చుకోగా, 104 స్థానాల్లో ఆధిక్యంలో ఉందని స్థానిక మీడియా వెల్లడించింది.

కాఠ్మాండూ మేయర్‌గా ఉన్న బాలేంద్ర షా.. జాపా-5 నియోజకవర్గంలో తన సమీప ప్రత్యర్థి, సీపీఎన్-యూఎంఎల్ అధ్యక్షుడు, నాలుగుసార్లు ప్రధానిగా పనిచేసిన కేపీ శర్మ ఓలీపై ఆధిక్యంలో ఉన్నారు. కాగా, వృత్తిపరంగా ఇంజినీర్ అయిన 35 ఏండ్ల బాలేంద్ర షా నేపాల్ ప్రధాని పీఠాన్ని అధిరోహించనున్నారు. అస్థిరతకు మారుపేరుగా ఉన్న నేపాల్‌లో గత 18 ఏండ్ల వ్యవధిలో 14 ప్రభుత్వాలు మారాయి. నేపాల్ ఎన్నికల ఫలితాలను భారత్ నిశితంగా పరిశీలిస్తున్నది. ఆ దేశంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడాలని భారత్ కోరుకుంటున్నది.

# గణపతీ లొంగిపోండి!



## మొదటి పేజీ తరువాయి

మాజీ మావోయిస్టులు వివిధ పదవుల్లో ఉన్నారని ప్రస్తావించారు. లొంగిపోయిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరదలచుకుంటే గాంధీభవన్‌కు వెళ్లి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలవాలని సూచించారు. అలా వచ్చే వారికి పార్టీ స్వాగతం చెబుతుందన్నారు. మావోయిస్టులే బయటకు వచ్చాక ఆ పార్టీపై నిషేధం ఉన్నా లేకున్నా ఒకటేనని, ఆయుధాలు పట్టిన వారి కోసమే ఈ నిషేధమని చెప్పారు.

లొంగిపోయినందుకు ఇచ్చే రివార్డులు తాము గౌరవంగా బతికే విధంగా ఉండాలని మావోయిస్టు నేతలు కోరారన్నారు. అయితే, మావోయిస్టు అగ్రనేతలపై ఉన్న రివార్డులు 1993లో ఏర్పాటయిన కమిటీ నిర్ణయించినవని, లొంగిపోయిన వారికి అవి సరిపోవని ముఖ్యమంత్రి అంగీకరించారు. వారి పునరావాసానికి సంబంధించి తగు భరోసాను ఇతర మార్గాల్లో చూపిస్తామని చెప్పారు. ఇంత భారీ స్థాయి లొంగుబాటుకు కారణమైన డీజీపీ శివధర్‌రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతిలను రేవంత్‌రెడ్డి అభినందించారు.

**రాష్ట్ర కమిటీ మాయమైంది: డీజీపీ**

మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అంతర్ధానమైందని, ఇంకా అందులో ఎవరు లేరని డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించారు. ఉన్నత నాయకత్వం లొంగిపోయిన నేపథ్యంలో ఆయుధాలతో అడవుల్లో చెల్లాచెదరైన మావోయిస్టు దళ సభ్యులను వెతికి పట్టుకుని లొంగిపోవడానికి తీసుకుని వచ్చామని చెప్పారు.

శనివారం లొంగిపోయిన 130 మందిలో 125 మంది ఛత్తీస్‌గఢ్ కు చెందిన వారని, తెలంగాణకు చెందిన వారు ఐదుగురని వివరించారు. రాష్ట్ర కమిటీ నాయకులు ముగ్గురు, రీజనల్ కమిటీ సభ్యుడు ఒకరు, డివిజన్ కమిటీ నాయకులు పది మంది, ఏరియా కమిటీ సభ్యులు 46 మంది, 70 మంది దళ సభ్యులు ఉన్నారని వెల్లడించారు. పీఎల్‌జీఏ మొదటి బెటాలియన్‌కు చెందిన 42 మంది, తెలంగాణ కమిటీలోని 30 మంది, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలోని 32 మంది, సెంట్రల్ రీజనల్ కమాండ్ కంపెనీకి చెందిన 16 మంది, కేంద్ర కమిటీ సభ్యుల వ్యక్తిగత సిబ్బంది పదిమంది లొంగిపోయిన వారిలో ఉ న్నారని శివధర్ రెడ్డి వివరించారు. తెలంగాణలో 2024 నుంచి ఇప్పటి వరకు 721 మంది మావోయిస్టులు

266 ఆయుధాలతో లొంగిపోయారన్నారు. ఇదీ దేశ చరిత్రలోనే అత్యుత్తమమైనదని చెప్పారు. లొంగిపోయిన వారిలో నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు, 19 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక రీజనల్ కమిటీ సభ్యుడు, 36 మంది డివిజనల్ కమిటీ నాయకులు, 131 మంది ఏరియా కమిటీ నాయకులు, 530 మంది దళ సభ్యులు ఉన్నారన్నారు.

స్వాధీనం చేసుకున్న ఆయుధాలివే

ఒక లైట్ మిషన్ గన్, 31 ఏకే 47 రైఫిళ్లు, 21 ఇన్సాస్ రైఫిళు ,, 20 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 18 పాయింట్ 303 రైఫిళ్లు, ఒక 9 ఎంఎం కార్బయిన్, ఒకటి 7.62 బోల్ట్ యాక్షన్ రైఫిల్, రెండు 8 ఎంఎం బోల్ట్ యాక్షన్ రైఫిళ్లు, 18 సింగల్‌షాట్ తుపాకులు, రెండు పిస్టళ్లు, ఒకఅమెరికా తయారీ కార్బయిన్, ఒక ఎఫ్ఏఎల్ రైఫిల్, రెండు బీజీఎల్, ఒక స్టెన్ కార్బయిన్, నాలుగు ఎయిర్‌గన్స్, 5205 తూటాలు.

**నవతకు 20 లక్షలు**

లొంగిపోయిన మావోయిస్టుల్లో రీజనల్ కమిటీ సభ్యురాలు చలసాని నవతకు రూ.20 లక్షలు, డివిజన్ కమిటీ సభ్యుడు అనిల్ కుమార్, భవాని, మాడ్వి అడిమేలకు ఒకొక్కరికి రూ.4 లక్షల చొప్పున మొత్తం రూ.12 లక్షలు, రాష్ట్ర కమిటీ సభ్యుడు బడిసే ఉ ంగయ్యకు రూ.20 లక్షల రివార్డును సీఎం రేవంత్‌రెడ్డి అందచేశారు. ఇతర దళసభ్యులకు లక్ష రూపాయల చొప్పున ఒకొక్కరికి డీజీపి శివధర్‌రెడ్డి రివార్డును ఇచ్చారు.

ఆయుధాలకు సంబంధించి ఎల్ఎంజీకి రూ.5 లక్షలు, ఏకే 47కి రూ.4 లక్షలు, ఇన్సాస్, ఎస్ఎల్ఆర్‌లకు రూ.2 లక్షలు, పాయింట్ 303 రైఫిళ్లకు లక్ష రూపాయలు చొప్పున కేంద్ర ప్రభుత్వ ప్రొత్సాహక బహుమతులను డీజీపీ అందచేశారు. మొత్తం 4.18 కోట్ల రివార్డులను అందజేశారు.

# నెలాఖరులోగా లక్ష గృహప్రవేశాలు

## అన్ని ఇళ్లకూ చెల్లింపులు పూర్తిచేస్తాం

## గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 7:** గ్రామీణ ప్రాంతంలో ఇప్పటి వరకు 3.60 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. ఇందులో లక్ష ఇళ్లకు ఈ నెల 31లోపు గృహప్రవేశాలు జరుగుతాయి అని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం సచివాలయంలో 99 రోజుల కార్యాచరణపై జిల్లా హౌసింగ్ పీడీలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి త్వరలోనే గృహప్రవేశాలకు అనుకూలమైన తేదీలను ప్రకటిస్తామన్నారు. ఇళ్లు మంజూరు చేసిన తరువాత కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో పూరిగుడిసెలు కనిపిస్తున్నాయన్నారు. గుడిసెల్లో ఉండే కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మంజూరు చేసిన ఇళ్లలో 20 శాతం ఇప్పటికీ ఎలాంటి పనులు చేపట్టలేదని.. ఈనెల 31వ తేదీలోపు లబ్ధిదారుల సమ్మతితో.. స్థానిక నేతల సహకారంతో పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్న ఇళ్లు.. జూన్ చివరి నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఏప్రిల్ నెలలో రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉంటుందన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఉపయోగించే సామగ్రి ధరలు పెరగడం వల్ల లబ్ధిదారులపై అదనపు భారం పడకుండా జిల్లా స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలు చొరవ తీసుకుని పనిచేయాలని సూచించారు. నిర్మాణానికి అవసరమైన ఇటుకల లభ్యత పెంచేందుకు పొదుపు సంఘాల ద్వారా బ్రిక్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేసి ప్రోత్సహించాలని సూచించారు. ఇళ్ల లబ్ధిదారులకు వివిధ కారణాలతో నిలిపివేసిన చెల్లింపులు పూర్తి చేయాలని ఆదేశించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఏ స్థాయిలో ఉన్నా.. లబ్ధిదారుల ఎంపికను మార్చి 31 లోపు పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఇళ్ల స్థలం లేని పేద కుటుంబాలకు ఈ ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సంక్షేమ పథకాల విజయవంతానికి సీఎం కార్యదర్శి ఒక్కరే ప్రయత్నం చయడం సరిపోదని.. ఆ శాఖలోని ప్రతి అధికారి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా పని చేసినప్పుడే ఫలితం ఉంటుందన్నారు.

# ఇరాన్-అమెరికా.. ఢీ అంటే ఢీ!

## ఇరాన్‌పై 80 ఫైటర్ జెట్లతో ఇజ్రాయెల్ భీకర దాడులు

## అమెరికా థాడ్ రాడార్ సిస్టమ్‌ను పేల్చేసిన ఇరాన్ సైన్యం

## గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ క్షమాపణలు

## ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం ఊరుకోబోమని హెచ్చరిక

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ఎనిమిదో రోజు ఘర్షణలు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్‌లోని పలు సైనిక స్థావరాలే లక్ష్యంగా 80 యుద్ధ విమానాలు, 230 బాంబులతో ఇజ్రాయెల్ విరుచుకుపడింది. దీనికి దీటుగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ ప్రతిదాడులు జరిపింది. దీంతో పశ్చిమాసియా అగ్ని గుండాన్ని తలపిస్తున్నది. మరోవైపు, ఇరాన్‌లోని పౌరుల నివాసాలు, పాఠశాలలే లక్ష్యంగా ఇజ్రాయెల్-అమెరికా దాడులకు పాల్పడుతున్నాయని ఇరానీయన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ తెలిపింది. ఘర్షణలు ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్‌లో 1,300 మంది మరణించినట్టు సమాచారం. మరోవైపు చమురు రవాణాకు అత్యంత కీలకమైన హొర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్, అమెరికా మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.

ఇజ్రాయెల్-అమెరికా దాడులు ఇలా..

ఇరాన్‌పై శనివారం అమెరికా-ఇజ్రాయెల్ డ్రోన్లు, క్షిపణులు విరుచుకుపడ్డాయి. 80 యుద్ధ విమానాలు, 230 బాంబులతో శనివారం వేకువజామున ఇరాన్‌లోని పలు సైనిక స్థావరాలను ధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అలాగే, ఇరాన్‌లోని మెహ్రాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు పలు ప్రాంతాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. తూర్పు లెబనాన్‌లోని నబీచిట్ నగరంపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 26 మంది మరణించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై ఇప్పటివరకూ చేసిన దాడుల కంటే అతిపెద్ద దాడి చేయడానికి తమ సైన్యం సిద్ధంగా ఉన్నట్టు ఆయన తెలిపారు. శనివారం ఇరాన్‌పై భీకర దాడులు జరుగబోతున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా పేర్కొన్నారు. వాళ్లు చెప్పినట్టుగానే శనివారం ఇరాన్‌పై తీవ్రమైన దాడులు జరిగాయి. మరోవైపు, యుద్ధం నేపథ్యంలో ఇరాన్ వైపు ఇప్పటికే రెండు యుద్ధ విమాన వాహక నౌకలను పంపించిన అమెరికా.. తాజాగా మరో వాహక నౌకను పంపించింది. ఇంకోవైపు, యుద్ధం తీవ్రత పెరుగుతున్న క్రమంలో భారీ మొత్తంలో సైనిక ఆయుధాలు, మందుగుండు సామగ్రిని ఇజ్రాయెల్‌కు విక్రయించడానికి తమ ప్రభుత్వం ఆమోదం తెలిపినట్టు అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

పౌరుల నివాసాలే లక్ష్యం

గడిచిన 8 రోజుల్లో ఇరాన్‌లోని పౌరుల నివాసాలు, స్కూల్స్ లక్ష్యంగా అమెరికా-ఇజ్రాయెల్ దళాలు భీకర దాడులు జరిపాయని ఇరానీయన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ తెలిపింది. 5,535 నివాస భవనాలు, 1,041 వాణిజ్య భవనాలు, 14 మెడికల్ సెంటర్లు, 65 పాఠశాలలు, 13 రెడ్ క్రెసెంట్ కేంద్రాలపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు జరిపినట్టు వెల్లడించింది.

ఇరాన్ ప్రతీకార దాడులు ఇలా...

ఇరాన్ కూడా ప్రతీకార దాడుల తీవ్రతను పెంచింది. అబుధాబిలోని జాయెద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఇరాన్ భారీ పేలుళ్లు జరిపింది. దీంతో ఆ ప్రాంతంలో పెద్దయెత్తున పొగ వ్యాపించింది. దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో దాడులు జరగ్గా.. ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ కావాల్సిన కొన్ని విమానాలు గాలిలో చక్కర్లు కొట్టినట్టు సమాచారం. పలు విమానాలను రద్దు చేశారు. 300 మిలియన్ డాలర్లతో నిర్మించిన జోర్డాన్‌లోని అమెరికా థాడ్ రాడార్ సిస్టమ్‌ను ఇరాన్ పేల్చేసింది. యూఏఈలోని అమెరికా ఎయిర్ కాంబాట్ సెంటర్‌తో పాటు మరో శాటిలైట్ కమ్యునికేషన్ హబ్‌ను పేల్చేసినట్టు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) వెల్లడించింది. బహ్రెయిన్ తన గగనతలాన్ని మూసేయగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. మరోవైపు ఖతార్‌లోని భారత పౌరులకు అక్కడి ఎంబసీ కీలక సూచన జారీ చేసింది. అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా గల్ఫ్ దేశాలపై ఇరాన్ విరుచుకుపడుతున్నది. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకొన్నది. దాడులకు సంబంధించి గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ క్షమాపణలు తెలియజేశారు. ఇకపై గల్ఫ్ దేశాలపై తమ నుంచి ఎటువంటి దాడి జరుగబోదని హామీనిచ్చారు. అయితే, గల్ఫ్ దేశాలు తమపై ప్రత్యక్ష దాడికి దిగితే, తాము అదే రీతిలో స్పందిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నదని వెల్లడించారు. ఇరాన్ అధ్యక్షుడి క్షమాపణల ప్రకటనపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యంగ్యంగా స్పందించారు. అమెరికా, ఇజ్రాయెల్ నిరంతర దాడులతో ఇరాన్ తోక ముడిచిందని ఎద్దేవా చేశారు. ఇకపై ఇరాన్ గల్ఫ్ దేశాలపై బెదిరింపులకు పాల్పడబోదన్నారు. ఇరాన్‌కు చెందిన ఐరిస్ దేనా యుద్ధనౌక ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన వారిని తిరిగి ఇరాన్‌కు పంపొద్దని శ్రీలంక ప్రభుత్వంపై అమెరికా ఒత్తిడి తీసుకొచ్చింది.

# 16 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు



## పునరుద్ధరించిన శాసనమండలి నేడు ప్రారంభం

## ఉత్తర్వులు జారీ చేసిన అసెంబ్లీ కార్యదర్శి

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)- మార్చి 7:** రాష్ట్ర శాసనసభ, శాసనమండలి బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్నాయి. గవర్నర్ ఆదేశాల మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసిన అసెంబ్లీ కార్యదర్శి రెండ్ల తిరుపతి.. 16వ తేదీ ఉదయం 11.45 గంటలకు ఉభయ సభలు ప్రారంభమవుతాయని తెలిపారు. తొలి రోజు శాసనసభ, శాసన మండలి సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఆ మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-227) వార్షిక బడ్జెట్‌ను ఈ నెల 20న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్నది. ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నెల 30 వరకూ సమావేశాలు జరపాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే.

కాగా, పునరుద్ధరించిన శాసనమండలి భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి అధ్యక్షుడు గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొంటారు.

# ఫైనల్ ఫైట్

## నేడు భారత్, న్యూజిలాండ్ తుది పోరు

## టైటిల్‌పై కన్నేసిన ఇరు జట్లు

## టీ20 ప్రపంచ కప్ టోర్నీ



**అహ్మదాబాద్:** ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్‌లో కీలక సమరానికి రంగం సిద్ధమైంది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. నెల రోజుల నుంచి అభిమానులను అలరిస్తున్న పొట్టి ప్రపంచకప్‌లో ఫైనల్ ఫైట్‌కు సమయం ఆసన్నమైంది. మరికొన్ని గంటల వ్యవధిలో ఆతిథ్య భారత్, న్యూజిలాండ్ మధ్య తుది పోరు జరుగనుంది. 20 జట్ల సమాహారంతో మొదలైన వరల్డ్‌కప్ ఆఖరి అంకానికి చేరుకుంది. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో ముచ్చటగా మూడోసారి కప్‌ను ముద్దాడేందుకు సూర్యకుమార్‌యాదవ్ నేతృత్వంలోని టీమ్‌ఇండియా కల సాకారం చేసుకోవాలని చూస్తుంటే.. సుదీర్ఘ కాలంగా అందని ద్రాక్షగానే మారిన వరల్డ్‌కప్ టైటిల్ కోసం కివీస్ చకోర పక్షిలా వేచిచూస్తున్నది. ప్రపంచంలోని రెండు మేటి జట్ల మధ్య పోరు కోట్లాది మంది ఫ్యాన్స్‌ను అలరించడం ఖాయంగా కనిపిస్తుండగా, ఆఖరి పోరాటానికి భారత్, న్యూజిలాండ్ అస్త్రశస్త్రాలతో సిద్ధమయ్యాయి.




# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక అమలు సన్నాహక సమావేశం

నల్గొండ టౌన్, మార్చి 7, (వార్త వేదిక సూర్య)

జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కలిసి పాల్గొన్న., నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పలు కీలక. అంశాలను ప్రస్తావించారు : బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు భూ సేకరణ కోసం 10 కోట్లు విడుదల చేయాలని కోరారు. అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మూడు చోట్ల ఎదురైతున్న భూ సమస్యను త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వేసవి కాలంలో ప్రజలు ఎదుర్కొనే లో వోల్టేజ్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరా మెరుగుపర్చాలని అధికారులను కోరారు.




## అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు పగిల్లా చందన ఎంపిక

గట్టుప్పల, మార్చి7, వార్త వేదిక సూర్య:



గట్టుప్పల మండల కేంద్రానికి చెందిన యువ క్రీడాకారిణి పగిళ్ల చందన అంతర్జాతీయ స్థాయిలో ఈ నెల 11 నుండి 15 వరకు థాయిలాండ్ దేశంలోని బ్యాంకాక్ నగరంలో జరగనున్న ఇండో-థాయిలాండ్ అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కు భారత జట్టులో పగిల్లా చందన ఎంపికైంది. అంతర్జాతీయ జట్టులో చోటు దక్కించుకోవడం పట్ల మండల వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు అధికారులు క్రీడాభిమానులు, ప్రజలు అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.అదేవిధంగా రాష్ట్ర, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు, కోచ్ పగిళ్ల జంగయ్య క్రీడాభిమానులు చందనకు శుభాకాంక్షలు తెలియజేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి



నల్లగొండ బ్యూరో, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి సమస్యలను ప్రభుత్వంతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అంగన్వాడి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని కోరుతూ, జిల్లా అంగన్వాడీ టీచర్స్ ఆయాల సంఘం అధ్యక్షురాలు జొన్నలగడ్డ వెంకటరమణ, జిల్లా సంఘ సభ్యులు కలిసి మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీల భవనాల మరమ్మత్తు కోసం 2 లక్షల కేటాయించామని, 60 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ బెన్ఫిట్ వర్తింప చేస్తామని, త్వరలో టీచర్లు ఆయాల నియామకాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పుట్టా సునీత, రాజ్యం, అరుణ, సుశీల, లావణ్య, సైదమ్మ, కవిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఏ.ఎస్.ఎఫ్ ఫౌండేషన్ చేయూత



నల్లగొండ బ్యూరో, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

అమ్మనబోలు పాఠశాలలో విద్యా సంవత్సరం 2014-15 లో పదవ తరగతి చదివిన మాతంగి కరుణ ఇటీవల అకాల మరణం చెందడంతో కీర్తిశేషులు మాతంగి కరుణ కుమార్తె, కుమారుని పేరు మీద ఎస్ఎస్సి బ్యాచ్ 2009 నుండి 2020 వరకు 11 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు, పాఠశాల పూర్వపు వ్యాయామ ఉపాధ్యాయులు చింతకాయల పుల్లయ్య కలిసి స్థాపించబడిన అమ్మనబోలు స్టూడెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 వేల రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేసారు. ఈ సందర్భంగా అమ్మనబోలు గ్రామ సర్పంచ్ కొంపెల్లి సైదులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు ఆకవరం శ్రీనివాస్ మరియు అమ్మనబోలు స్టూడెంట్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చింతకాయల పుల్లయ్య, ఫౌండేషన్ సభ్యులు అయిన పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా ఫిక్స్ డిపాజిట్ పాస్ బుక్ ను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అయిన అమ్మనబోలు గ్రామ ఉపసర్పంచ్ సునీత మల్లేష్, పల్లెపాడు గ్రామ ఉపసర్పంచ్ దిలీప్ రెడ్డి, వార్డు మెంబర్లు ప్రవీణ్ కుమార్, శిరీష, అనిత, తేజ, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు అయిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలు ఉపసంహరించుకోవాలి

సిపిఎం నిరసన



నల్లగొండ బ్యూరో, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పద్మ నగర్‌లో కట్టెల పొయ్యి పెట్టి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సరైన కూలీ గిట్టుబాటుగాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలపై మరింత భారం మోపుతూ గృహ అవసరాలకు 60 రూపాయలు, కమర్షియల్ సిలిండర్ కు 115 పెంచడం సరికాదని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు కేంద్ర ప్రభుత్వం సిలిండర్ పెంచుతూ కానుక ఇచ్చిందని ఎద్దేవా చేశారు. పెంచిన సిలిండర్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, 17, 35 డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి గంజి నాగరాజు, శాఖ సభ్యులు మిరియాల శ్రీవాణి, పవర్లూమ్ మహిళా కార్మికులు పసునూరి లలిత, రాపోలు యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



నల్లగొండ బ్యూరో, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

నార్కట్పల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్మనబోలులో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అమ్మనబోలు పాఠశాల పూర్వ విద్యార్థులు అమ్మనబోలు స్టూడెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, స్కెల్‌లు, హాల్ టికెట్ కవర్స్ ను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన అమ్మనబోలు గ్రామ సర్పంచ్ కొంపెల్లి సైదులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖరెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు ఆకవరం శ్రీనివాస్, అమ్మనబోలు స్టూడెంట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, పాఠశాల పూర్వపు వ్యాయామ ఉపాధ్యాయులు చింతకాయల పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 14 నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షల ను ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన పూర్వ విద్యార్థులను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో అమ్మనబోలు గ్రామ ఉపసర్పంచ్ చిలుకూరి సునీత, మల్లేష్, పల్లెపాడు గ్రామ ఉపసర్పంచ్ దిలీప్ రెడ్డి మరియు వార్డ్ మెంబర్లు ప్రవీణ్ కుమార్, శిరీష , అనిత, తేజ మరియు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,ఫౌండేషన్ సభ్యులు అయిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్దార్థ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం



గట్టుప్పల, మార్చి 7, వార్త వేదిక సూర్య:

గట్టుప్పల మండల కేంద్రం లో సిద్దార్థ ప్రాథమిక పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ఆయిన వేల నేడు విద్యార్థులు తోటి విద్యార్థులకు విద్యను బోధించడంతో ఆనందించారు.పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులే ఉపాధ్యాయులు గా మరి సంబంధిత అంశలపై విద్య బోధన తోటి విద్యార్థుల కు బోధిస్తూ సంతోషించారు.డిఈఓ గా ఝాన్సీ ఎంఈఓ గా అఖిల్ హెడ్మాస్టార్ గా అవని విద్యార్థులు ఉపాధ్యాయులు గా బాధ్యతలు స్వీకరించి తరగతులను నిర్వహించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బిమాగాణి విజయలక్ష్మి హెడ్మాస్టర్ జంగయ్య అభినందించారు.కార్యక్రమంలో పాటశాల ఉపాధ్యాయులు కవిత, రమ్య,సుష్మా, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక, పురుషాధిపత్య రుగ్మతలపై సంఘటితంగా ఉద్యమించాలి

- ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనసూయ
- చెరుకు లక్ష్మి హంస పౌండేషన్ చైర్మన్
- శ్రామిక మహిళల ఉపాధిపై మోడీ ప్రభుత్వం దాడి: ఎం. డేవిడ్ కుమార్
- సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ




నల్లగొండ బ్యూరో, మార్చి 7 (వార్తా వేదిక సూర్య )

అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవ వారోత్సవాలలో భాగంగా శనివారం ప్రగతిశీల మహిళా సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు సిలువేరు సునీత అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభను నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యు) రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనసూయ, హంస పౌండేషన్ చైర్మన్ చెరుకు లక్ష్మి లు పాల్గొని మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం శ్రామిక వర్గ మహిళల పై పనిభారాన్ని మోపుతూ, వారి శ్రమను దోచుకునేందుకు అదనపు పని గంటలు పెంచుతూ, కార్పొరేట్లకు ఊడిగం చేసే విధానాలను అమలు చేస్తున్నారని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చి, బడ్జెట్లో కోతలు విధిస్తూ క్రమంగా ఆ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఇది 26 లక్షల కోట్ల ఉపాధి జాబ్ హోల్డర్లకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు, ఉపాధి కల్పించేందుకు ఈ పథకాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఉపాధి హామీ పథకంలో అత్యధికంగా పని దొరికేది మహిళలకు, దళిత, ఆదివాసి, గిరిజనులకు మాత్రమేనని ఆ చట్టాన్ని రద్దు చేస్తే ఆ సామాజిక వర్గ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని విమర్శించారు. పేరు మార్చిన ఈ పథకానికి 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రాలు ఖర్చులు భరించాలని నిర్ణయించడం అంటే దాన్ని క్రమంగా ఎత్తివేసే ఆలోచనేనని అన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం చట్టాలలో మార్పులు చేస్తూ ముఖ్యంగా మహిళ శ్రామిక వర్గంపై భారాలు మోపడానికి పూనుకున్నదని, ఈ విధానాలకు వ్యతిరేకంగా అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని మహిళలు సంఘటితంగా ఉద్యమించాలని అన్నారు.సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు, హత్యలు, హత్యాచారాలు, లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయని మండిపడ్డారు. సామాజిక భద్రత కరువయిందని అన్నారు. మహిళలు పురుషాధిపత్యంపై ఉద్యమిస్తూనే సామజిక, రాజకీయ చైతన్యం పెంచుకొని పోరాడాలని, మహిళలపై వేధింపులపై స్పందించి, సామాజిక రుగ్మతలపై గొంతెత్తాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, ఏ.ఐ.కే.యం.ఎస్ జిల్లా కోశాధికారి గజ్జి రవి, పి.ఓ. డబ్ల్యూ నాయకులు మాగి చైతన్య, గజ్జి లక్ష్మి, రావుల తారమ్మా, మామిడోజు నాగలక్ష్మి, వేముల చైతన్య, బొంగరాల జోష్న, పద్మ, రజిత, అండమ్మా, మణెమ్మ, స్వరూప, యశోద తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

దేవరకొండ, మార్చి 7 (వార్త వేదిక సూర్య):

దేవరకొండ పట్టణం హనుమాన్ నగర్‌కు చెందిన శ్రీనివాస్ చారీ (తనీష్), తండ్రి రవీంద్ర చారీ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన మన్నెగూడలోని ఏవీఎస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ ఈరోజు హాస్పిటల్‌కు వెళ్లి శ్రీనివాస్ చారీని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. బాధితుడి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇస్తూ తక్షణ సహాయం కింద 20,000/- రూపాయల (ఇరవై వేల రూపాయలు)లి ఆర్థిక సాయాన్ని అందజేశారు మరియు ఇంకా ముందు ఎలాంటి అవసరాలున్న అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ గారితో పాటు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ప్రతిష్టాత్మక ఐఐఎం కలకత్తా బోర్డు గవర్నెన్స్ బోర్డు సభ్యుడిగా జగదీష్ కుమార్

నల్గొండ టౌన్, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం మామిడాల గ్రామానికి చెందిన ప్రొఫెసర్ జగదీష్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది మురము ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవిలో ఆయన నాలుగు సంవత్సరాలు లేదా 70 సంవత్సరాల వయసు వచ్చేవరకు కొనసాగనున్నారు. జగదీష్ కుమార్ మారుమూల గ్రామమైన మామిడాల గ్రామంలో 1960 సంవత్సరంలో సాధారణ కుటుంబంలో జన్మించారు. డిగ్రీ వరకు నల్లగొండ జిల్లాలోనే పూర్తి చేశారు. ఐఐటి మద్రాస్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్లో ఎమ్మెస్ మరియు పీహెచ్డీ పట్టా పొందారు. ఆయన ఢిల్లీ ఐఐటి ఎలక్ట్రికల్ విభాగం ఇంజనీరింగ్ ప్రొఫెసర్గా, అనంతరం జేఎన్యూ వైస్ ఛాన్సలర్గా 216 నుంచి 20 22 వరకు, 2022 నుంచి 2025 వరకు యూజ్ చేసి చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రొఫెసర్గా విద్యాభివృద్ధికి చేసిన విశిష్ట పురుషకి గాను ఇటీవల పద్మశ్రీ అవార్డు కూడా అందుకున్నారు. ప్రస్తుతం ఐఐఎం కోల్కత్తా బోర్డు ఆఫ్ గవర్నమెంట్ చైర్మన్గా ఎన్నికవ్వడంతో మండల ప్రజలు గ్రామస్తులు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కుంభం మధు గౌడ్ ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్

దేవరకొండ, మార్చి 7 (వార్త వేదిక సూర్య):



నేరడిగోమ్ము మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన కుంభం మధు గౌడ్ ప్రమాదవశత్తు రోడ్డు ప్రమాదంలో గాయాపడిన విషయం తెలుసుకొని వారి నివాసంలో కలిసి పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ గారితో పాటు నాగిళ్ళ ఆంజనేయులు, మదన్ తదితరులు ఉన్నారు.

# కుదువాన్ పూర్‌లో ప్రగతి ప్రణాళిక



నల్గొండ టౌన్, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

నల్గొండ మండలం కుద్వాన్ పూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ పాలకవర్గం ఘనంగా ప్రారంభించింది దీనిలో భాగంగా గ్రామ సర్పంచి వెంకన్న రాణి. ఉపసర్పంచ్ నర్సిరెడ్డి వార్డు మెంబర్లు. పంచాయతీ కార్యదర్శి జావిద్ పలువురు పాల్గొన్నారు గ్రామపంచాయతీ కార్యాలయం. ఆవరణం శుభ్రం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 99 రోజుల కార్యక్రమం చేపట్టి పల్లె అభివృద్ధికి పూనుకోవడం ద్వారా పల్లెలలో వెలుగులు విరజమతాయన్నారు.



సంపుటి : 1, సంచిక : 281 వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
ఆదివారం, మార్చి 8, 2026

## రాష్ట్ర మహిళ ప్రజలందరికి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు

**మాజీ కార్పొరేటర్ కంది శైలజ**



**సికింద్రాబాద్, మార్చి 7(వార్త వేదిక సూర్య)**
తెలంగాణ రాష్ట్ర మహిళ ప్రజలందరికి బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కనులు తెలిసిన క్షణం నుండి బంధం కోసం బాధ్యత కోసం కుటుంబం కోసం అందర్నీ కనుపాపలా తరిచి ఆత్మీయతని పరిచి తన వారి కోసం అహర్నిశలు కష్టించి వారి కళల్ని పోషించి, అవమానాన్ని సహించి వారి భవిష్యత్తు గురించి తన ఇంటిని నందనవనం చేసే స్త్రీకి పాదాభివందనం అని తెలిపారు. అదేవిధంగా స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే జీవం లేదు, శ్రీ లేకపోతే సృష్టే లేదని పేర్కొన్నారు

## యోగ టీచర్ సామల లక్ష్మికి మండల విద్యా అధికారి చేతుల మీదుగా సన్మానం




**మైలర్ దేవ్ పల్లి, మర్చి 7 (వార్త వేదిక సూర్య) :**
అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ వెంకటేశ్వర కాలనీలో ఉన్న ఆదిత్య టాలెంట్ హై స్కూల్లో శనివారం త్రికాల ప్రదర్శన, సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తి పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారి శంకర్ రాథోడ్ చేతుల మీదుగా యోగ టీచర్ సామల లక్ష్మిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆమె విద్యార్థులకు యోగ సాధనలో అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖాధికారిగా నియమితులైన నిరంజన్ సార్‌కు ఘన సన్మానం




**మైలర్ దేవ్ పల్లి, మర్చి 7 (వార్త వేదిక సూర్య) :**
జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, మణికొండ ప్రధానోపాధ్యాయుడు నిరంజన్ సార్ ఆధ్వర్యంలో పాఠశాల ఎంతో అభివృద్ధి సాధించిందని, మండల స్థాయిలోనే ఉత్తమ ఫలితాలను సాధించి మంచి పేరును సంపాదించిందని విద్యా ప్రముఖులు పేర్కొన్నారు. మేలిమి బంగారం లాంటి విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఆయన కృషి ఎంతో గొప్పదని అభినందించారు. ఇటీవల నిరంజన్ సార్‌కు పదోన్నతితో పాటు అదనపు బాధ్యతగా మండల విద్యాశాఖాధికారిగా నియామకం జరగడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఈ సందర్భంగా విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ద్వంద్వ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే సామర్థ్యం నిరంజన్ సార్‌లో ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు ఆయనకు దుశ్శాలు వాతో ఘనంగా సన్మానం చేసి, చిరు కానుకను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు, సీతారాం ధూళిపాళ, దిలీప్ కక్కడ్, కుంబగళ్ళ ధనరాజ్, హరి హరనాథ్ రెడ్డి, భాను చందర్, ప్రవీణ్, షేక్ ఆరిఫ్, సుబ్రమణ్యం, కామేశ్వర్ రావు, ముక్తేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళ సోదరీమణులందరికీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు

**ఎంపిపిఎస్ ఆర్కెపురం ఎస్జీటీ: సయ్యద్ రూహి**



**సికింద్రాబాద్, మార్చి 7(వార్త వేదిక సూర్య)**
తెలంగాణ రాష్ట్ర మహిళ సోదరీమణులందరికీ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) రాష్ట్ర మహిళ సంయుక్త కార్యదర్శి ఎంపిపిఎస్ ఆర్కెపురం ఎస్జీటీ సయ్యద్ రూహి ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ... మహిళలందరూ అన్ని రంగాలల్లో ముందుండాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ లోకంలో స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు. మరి.. మనల్ని కంటిపాపలా కాపాడే 'స్త్రీమూర్తి'ని స్మరించుకోవడం మన అందరి బాధ్యత. తల్లిగా లాలిస్తూ.. చెల్లిగా తోడుంటూ.. భార్యగా బాగోగులు చూస్తూ.. దాసిలా పనిచేస్తూ.. కుటుంబ భారాన్ని మోస్తూ... సర్వం త్యాగం చేస్తుంది మహిళ. అంతటి గొప్ప మహిళకు మనసారా ధన్యవాదాలు చెప్పుకునే సమయం ఇదే. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'ఆమె'కు చక్కని బహుమతి అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## స్త్రీ లేక పోతే సృష్టిలో జీవం లేదు...
# స్త్రీ లేక పోతే అసలు సృష్టే లేదు



**నల్లగొండ బ్యూరో, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)**
ఆమె.. తల్లిగా లాలలిస్తుంది. చెల్లిగా తోడుంటుంది. భార్యగా బాగోగులు చూస్తూ.. దాసిల పనిచేస్తుంది. కుటుంబ భారాన్ని మోస్తూ.. సర్వం త్యాగం చేస్తుంది.స్త్రీ లేక పోతే జననం లేదు. స్త్రీ లేక పోతే గమనం లేదు. స్త్రీ లేక పోతే సృష్టి లో జీవం లేదు. స్త్రీ లేక పోతే అసలు సృష్టే లేదు. కంటి పాపల కాపాడే స్త్రీ మూర్తి కి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు. అంతటి గొప్ప మహిళకు మనసారా ధన్యవాదాలు చెప్పుకునే సమయం ఇదే. మార్చి 8 అంతర్జాతీయ మహిళ దినోత్సవం. మహిళ ల స్థితి, గతులు బాగు పడనిదే సమాజం అభివృద్ధి చెందదు. అన్ని మారుతున్నాయి మహిళ ల పట్ల మన ఆలోచన ధోరణి తప్పా. మహిళ ల పై అత్యాచార సంస్కృతి నేటి పరిస్థితు ల్లో ఆందోళన కలిగిస్తుంది. సమాజ నిర్మాణం లో సగ భాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతి కి మూలం. ఇదే నినాదం తో ఐక్యరాజ్య సమితి మార్చి 8 న అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకను ఏటా నిర్వహిస్తోంది. సమాజం లో మహిళలు ఆత్మ గౌరవం తో, స్వశక్తి తో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చు కోగలిగే నిరంతర జీవనాధార అవకాశాలు తామే స్వయంగా నిర్మించుకోగలిగే ఉన్నత స్థితి కి చేరుకొని స్త్రీ శక్తి ఏంటో ప్రపంచానికి తెలియజెప్పుతూనే ఉంది. ప్రారంభం లో మహిళ దినోత్సవం వేరు వేరు తేదీ ల్లో జరుపుకున్నారు. చికాగో లో 1908 మే 3 న, న్యూయార్క్ లో 1909 ఫిబ్రవరి 28 న, 1910 ఫిబ్రవరి 27 న, రెండో వ అంతర్జాతీయ సామ్యవాద సమావేశానికి ముందుగా 1910 లో ఆగస్టు నెలలో కోపెన్హాగన్ లో జరిగింది అమెరికా సామ్యవాదుల చే ఉత్తేజితులై జర్మన్ సామ్య వాది లూయిస్ జియర్జ్ వార్షిక అంతర్జాతీయ మహిళ దినోత్సవం జరపాలని ప్రతి పాదించగా సహ జర్మన్ సామ్య వాది జడ్కిన్ సమర్థించారు. 17 దేశాల నుంచి వచ్చిన 100 మంది మహిళలు. మహిళల కు ఓటు హక్కు తో పాటు సమాన హక్కులు సాధించడానికి సరైన వ్యూహం అని అంగీకరించారు. తదుపరి సంవత్సరం 1911 మార్చి 19 న పది లక్షల మంది కి పైగా ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల లో మహిళా దినోత్సవం ఆచరించారు.1913 లో రష్యా ను మహిళ లు వారి మొదటి మహిళా దినోత్సవాన్ని ఫిబ్రవరి చివరి ఆదివారం జరుపుకున్నారు. 1914 వరకు మహిళా సమస్య ల గురించి ఎన్నో ఆందోళనలు జరిగిన అవేవి మార్చి 8 న జరగలేదు. 1914 నుంచి ఆ రోజు నే మహిళా దినోత్సవం గా ప్రకటించుకున్నారు. ఆరోజు ఆదివారం కావడం వలన అలా ప్రకటించి ఉండవచ్చు. కానీ అప్పటి నుండే అన్నిదేశాల లోనూ మార్చి 8 నే మహిళా దినోత్సవం గా తీర్మానించారు.1914 లో జర్మనీ జరుపుకున్న మహిళా దినోత్సవాన్ని మహిళా ఓటు హక్కు కోసం అంకితమిచ్చారు. అయితే 1918 గాని వారికి ఓటు హక్కు రాలేదు.1917 లో ఫిబ్రవరి విప్లవం ఆ నెల చివరి ఆదివారం సెయింట్ పీటర్స్ బర్గ్ లో మహిళా దినోత్సవం జరుపుకోవడం తో మొదలైంది. ఆ రోజు సెయింట్ పీటర్స్ బర్గ్ మహిళలు అందరు మొదటి ప్రపంచ యుద్ధం, రష్యా లోని ఆహార కొరత ముగిసి పోవాలని నినదించారు. దీనినే బ్రెడ్, శాంతి డిమాండ్ గా వ్యవహరించారు. విద్య, వైద్యం,వ్యాపారాలు,రాజకీయాలు,క్రీడలు, బ్యాంకింగ్,అంతరిక్షం వంటి పలు రంగాల్లో మహిళ లు రాణిస్తూ, మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారు. మానవ వనరుల సంపూర్ణ వినియోగం లో వీరి పాత్ర కూడా కీలకం. రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను చేరుకొని పురుష శక్తి కి తామేమీ తీసిపోమని చాటి చెపుతుంది స్త్రీ శక్తి. తాము ఇంటికే పరిమితం కాదంటూ,పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తున్నారు. కార్యేషు దాసి, కరణేషు మంత్రి, బోజేషు మాత, శయనేషు రంభ అని కవి చెప్పినట్లు గా ప్రతి మగాడి విషయం లో స్త్రీ పాత్ర లేనిదే అతనికి మనుగడే లేదు. అన్నం కలిపి గోరు ముద్ద పెట్టేటప్పుడు తన బిడ్డపై ఉన్న ప్రేమ కూడా కలిపి పెడుతుంది. ఆ బిడ్డ ఎంతో ఇష్టంగా ఆ ముద్దలు తింటుంటే ఆ బిడ్డ కడుపు నిండుతుందో లేదో గాని ఆ తల్లి కడుపు ఆనందం తో నిండిపోతుంది. అది అమ్మ ప్రేమంటే. స్త్రీ మూర్తి గొప్ప తనమంటే.

## అమ్మ చదువు కోక పోయిన నన్ను మా చెల్లిని, చదివించించి.మంచి స్థాయిలో నిలబెట్టింది

**జంజిరాల. సునిత ఉపాధ్యాయురాలు**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మణుల కు అందరికీ శుభాకాంక్షలు. ఒకప్పుడు ఇంటికి పరిమితమైన మహిళా ఇప్పుడు ప్రపంచం అంతా చుట్టి,అంతరిక్షం లోకి కూడా వెళ్లగలుగుతుంది. మహిళ అంటేనే ఒక శక్తి. చదువులో సరస్వతి గాను, సంపాదనలో లక్ష్మీ దేవి గాను, ధైర్య సాహసాలలో దుర్గా దేవి గాను, అన్నం పెట్టడం లో అన్నపూర్ణ గాను, ఓపిక సహనం లో భూదేవి గాను , ప్రేమ ను పంచడం లో, ఒక తల్లి గాను, చెల్లి గాను, భార్య గాను తన పాత్రను సమర్ద వంతంగా పోషిస్తుంది. మహిళా అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది అని చెప్ప వచ్చు. ఇప్పుడు రాజకీయాలలో కూడా రాణిస్తుంది.మన నల్గొండ మేయర్, మండల విద్యాశాఖాధికారి కూడా మహిళ అని గర్వంగా చెప్ప వచ్చు. మన రాష్ట్ర పతి కూడా మహిళ నే.ఇలా చాలా మంది మహిళలు తమ శక్తి సామర్థ్యాలు చూపుతున్నారు. ఒక గృహిణి గా తన కుటుంబ బాధ్యతలు,మోస్తూ ,ఉద్యోగాలు చేస్తూ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ సమాజం లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ను తెచ్చుకుంటుంది. నేను కూడా ఒక మద్య తరగతి కుటుంబం నుండి వచ్చి ఇప్పుడు ఒక ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి టీచర్ గా పనిచేస్తున్నాను. మా అమ్మ చదువు కోక పోయిన నన్ను. మా చెల్లిని,చదివించి ఇప్పుడు మంచి స్థాయిలో నిలబెట్టింది. ఇలాంటి మహిళా మణుల కు నా వందనాలు.

# డిండి ప్రాజెక్టుపై వివక్ష ఆపాలి

**ఏదుల రిజర్వాయర్ నుంచి సమానమైన ఎత్తుతో నీటి తరలించాలే**
**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**
**436 లెవల్ నుంచే డిండి ప్రాజెక్టుకు నీరు తీసుకొస్తాం**
**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ**



**నల్లగొండ బ్యూరో, మార్చి 7 (వార్తా వేదిక సూర్య )**
ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలుపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో డిండి--శివన్నగూడెం ప్రాజెక్టులపై తీవ్ర చర్చ జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. డిండి ప్రాజెక్టు విషయంలో నీటిపారుదల శాఖ ఈఎన్సీ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఏదుల రిజర్వాయర్ నుంచి నీటి తరలింపు విషయంలో పాలమూరు--రంగారెడ్డి (వట్టెం) ప్రాజెక్టుకు 436 మీటర్ల ఎత్తు నుంచే నీటిని తరలించే అవకాశం కల్పిస్తుండగా, డిండి కాలువకు మాత్రం 440 మీటర్ల ఎత్తు నుంచే నీటిని తీసుకునేలా నిబంధనలు పెట్టడం నల్లగొండ జిల్లాపై జరుగుతున్న అన్యాయమని అన్నారు. వట్టెం ప్రాజెక్టు వైపు ఆరు మోటార్లకు బదులుగా ఎనిమిది మోటార్లు ఏర్పాటు చేసి రోజుకు రెండు టీఎంసీల నీటిని తరలించేలా అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. డిండి ప్రాజెక్టుకు 436.70 మీటర్ల స్థాయి నుంచి నీరు ఇవ్వకుండా 440 మీటర్ల నిబంధన విధించడం వల్ల రోజుకు రావాల్సిన ఆరు వేల క్యూసెక్కుల నీరు బదులుగా కేవలం 1500 క్యూసెక్కుల నీరు మాత్రమే అందుతోందని చెప్పారు. రిజర్వాయర్‌లో నీటి మట్టం 440 మీటర్ల నుంచి 436.70 మీటర్లకు తగ్గిన తర్వాత ఈ 1500 క్యూసెక్కుల నీరు కూడా కేవలం 56 రోజులపాటు మాత్రమే డిండి కాలువకు అందే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. దీంతో ప్రభుత్వం నిర్ణయించిన 30 టీఎంసీల నీటికి బదులుగా కేవలం 7 టీఎంసీల నీరు మాత్రమే నల్లగొండ జిల్లాకు వచ్చే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి కొనసాగితే మునుగోడు, దేవరకొండ ప్రాంతాల్లో సాగునీరు, తాగునీటి సమస్యలు తీవ్రంగా మారే అవకాశముందని తెలిపారు. వేల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న శివన్నగూడెం వరకు ప్రాజెక్టులు కూడా వృథా అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నాగర్‌కర్నూల్, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాల్లోని 21 మండలాలకు చెందిన 3.61 లక్షల ఎకరాల ఆయకట్టుకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాబట్టి నీటిపారుదల శాఖ మంత్రి వెంటనే స్పందించి ఈఎన్సీ తీసుకున్న వివక్షాపూరిత నిర్ణయాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. వట్టెం ప్రాజెక్టుతో సమానంగా డిండి ప్రాజెక్టుకు కూడా 436 మీటర్ల లెవెల్ నుంచే నీటిని విడుదల చేసేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

**స్పందించిన మంత్రి కోమటిరెడ్డి**

ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ, డిండి ప్రాజెక్టుకు 436 లెవెల్ నుంచే నీటిని తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిండి-శివన్నగూడెం ప్రాజెక్టులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

# బీజేపీ పంథాలోకి గవర్నర్ నియామకం

**హైదరాబాద్, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)**
తెలంగాణలో గవర్నర్ ను కేంద్రం అనూహ్యంగా మార్చేసింది. బీజేయేతర ప్రభుత్వాలు ఉన్న చోట్ల గవర్నర్లు ఎలా వ్యవహరిస్తారో దానికి బిన్నంగా జిష్ణుదేవ్ శర్మ వ్యవహరించారు. ప్రభుత్వంతో ఎలాంటి లొల్లి పెట్టుకోలేదు. నిజానికి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేంద్రంతో ఎలాంటి లొల్లి పెట్టుకోవడం లేదు. రాజకీయంగా విభేదిస్తూనే పాలనా పరంగా కలసి పని చేస్తున్నారు. కానీ ఇప్పుడు గవర్నర్ ను మార్చడంతో... తమ పంథాలోకి బీజేపీ వెళ్లనుందని భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో గెలిచి తీరాలనుకుంటున్న బీజేపీ.. గవర్నర్ ద్వారా ఇతర పనులు చక్కబెట్టిని పార్టీని దూకుడుగా ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహాన్ని అమలు చేసే అవకాశం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. తెలంగాణ రాజకీయాల్లో గవర్నర్ మార్పు ఒక్కసారిగా ప్రకంపనలు సృష్టించింది. సౌమ్యుడిగా, వివాదరహితుడిగా పేరు తెచ్చుకున్న జిష్ణుదేవ్ వర్మను మహారాష్ట్రకు బదిలీ చేసి, ఆయన స్థానంలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను నియమించడం వెనుక కేంద్రంలోని బీజేపీ అగ్రనాయకత్వం ఒక పక్కా వ్యూహంతో ఉన్నట్లు కనిపిస్తోంది. జిష్ణుదేవ్ వర్మ హయాంలో ప్రభుత్వానికి, రాజ్ భవన్ కు మధ్య సంబంధాలు చాలా సజావుగా సాగాయి. గతంలో డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ హయాంలో ఉన్న ఘర్షణ వాతావరణం జిష్ణుదేవ్ వర్మ వచ్చిన తర్వాత కనిపించలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కేంద్రంతో పాలనాపరమైన సత్సంబంధాలను కొనసాగిస్తూ వచ్చింది. ఈ క్రమంలో కేవలం రాజకీయ పోరాటమే కాకుండా, గవర్నర్ వ్యవస్థ ద్వారా కూడా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. బిల్లుల ఆమోదం, యూనివర్సిటీ నియామకాలు, పాలనాపర మైన విచారణల విషయంలో ఇకపై రాజ్ భవన్ నుంచి గట్టి సమా ధానాలు రావొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. బీజేపీ ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న దూకుడు గవర్నర్ విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేస్తే, రేవంత్ సర్కార్‌కు ఇబ్బందులు తప్పవు. బీజేపీ కేవలం ఒక రాజకీయ పార్టీగా కాకుండా, ప్రభుత్వ యంత్రాంగంలోని అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ ప్రజల్లోకి వెళ్లాలని చూస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనని చాటిచెప్పడానికి, గవర్నర్ మార్పు ఒక మొదటి అడుగుగా భావించవచ్చు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై గవర్నర్ జోక్యం పెరిగితే, అది సహజంగానే అధికార కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా సవాలుగా మారుతుందని అనుకోవచ్చు.

## మహిళల అభివృద్ధితో దేశ ప్రగతి: ఆడికే మహేందర్

**మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు**



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 7 (వార్త వేదిక సూర్య) :**
మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశంలోని మహిళలందరికీ శ్రీ కుమారస్వామి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆడికే మహేందర్ శుభాకాంక్షలు తెలిపారు. గత ఆరు సంవ త్సరాలలో దేశంలో మహిళల అభివృద్ధి, ప్రగతి అంతకు ముందెన్నడూ లేని స్థాయిలో మెరుగు పడిందని ఆయన అన్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే మరియు ప్రపంచ బ్యాంకు నివేదికలు వంటి ప్రామాణిక సంస్థలు వెల్లడించిన లెక్కల ప్రకారం మహిళలు విద్య, ఆరోగ్యం, భద్రత వంటి రంగాల్లో గణనీయమైన పురోగతి సాధిం చారని తెలిపారు. 2023--24 నాటికి దేశంలో మహిళల విద్యా శాతం 73 శాతానికి పెరగడం ఆనందదాయకమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బేటీ బచావో -బేటీ పడావో, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు వంటి మహిళల సంక్షేమ కార్యక్ర మాల వల్ల పాఠశాలల్లో బాలికల ప్రవేశాలు గణనీయంగా పెరిగాయ ని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మంచి మార్పు కనిపిస్తోందని చెప్పారు.మన దేశంలో మహిళలు అత్యున్నత పదవుల్లో సేవలు అందించడం గర్వకారణమని తెలిపారు. దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ వంటి మహిళా నాయకులు తమకు కేటాయించిన శాఖల్లో సమర్థంగా పని చేస్తూ మహిళల సామర్థ్యాన్ని చాటుతున్నారని పేర్కొన్నారు.దేశ రక్షణ రంగంలో కూడా మహిళలు తమ ప్రతిభను చాటుకుంటున్నారు. ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ "సింధూర్" కార్యక్రమంలో మహిళా అధికారులు కీలక పాత్ర పోషించడం దేశానికి గర్వకారణమని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మరోసారి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేస్తూ మహిళలందరికీ మాతృవందనం తెలిపారు.

## ప్రజల ఆరోగ్యానికి సేవా కార్యక్రమాలు అవసరం

**తోకల శ్రీనివాస్ రెడ్డి**



**మైలర్ దేవ్ పల్లి, మర్చి7 (వార్త వేదిక సూర్య) :**



రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్‌లో సీనియర్ నాయకులు సంతు గౌడ్ ఆధ్వర్యంలో ఎటీజీ ఫౌండేషన్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రజలు అందరూ ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులను అభినందిస్తూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల భాస్కర్, మారు మురళి, గోపాల్ నాయక్, భూషణ్, ప్రభుదాస్, గురుస్వామి, రంజిత్ సింగ్, భరత్, రమేష్ రెడ్డి, కురుమూర్తి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పర్యటన షెడ్యూల్



**దేవరకొండ మార్చి 7 (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే నేను ఆటో బాల నాయక్ పర్యటన కార్యక్రమాలు ఉదయం 8:30గంటలకు చింతపల్లి మండలంలోని మాల్ గ్రామంలో శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొంటారు. ఉదయం 10:00 గంటలకు దేవరకొండ మండలంలోని సూర్య తండాలో జల మహోత్సవ కార్యక్రమం మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11:00 దేవరకొండ మండలంలోని దుబ్బతండాలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11:30 గంటలకు దేవరకొండ మండలంలోని చింతబావి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 12:30 గంటలకు దేవరకొండ మండలంలోని గిరిజా నగర్ తండాలో నూతనంగా నిర్మించబోయే మహిళా సమాఖ్య సంఘ భవనం మరియు గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 1:00 గంటలకు దేవరకొండ మండలంలోని వెంకట్ తండాలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1:30 గంటలకు దేవరకొండ మండలంలోని యల్లారెడ్డి బావి గ్రామంలో నూతనంగా నిర్మించబోయే మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 2:00 గంటలకు దేవరకొండ మండలంలోని జిల్లెపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం పలు శుభకార్యాలలో పాల్గొంటారు. ఎమ్మెల్యే క్యాంప్ వర్గాలు తెలిపారు.





# ఘనంగా గాంధీజీలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

- స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం
- చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు
- అబ్బురపరిచిన గాంధీజీ స్వపరిపాలన...

నాంపల్లి, మార్చి 7(వార్త వేదిక సూర్య)

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలో గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులకు స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించినట్లు నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు, చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం నాడు నాంపల్లి గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు లుగా పెద్ద కాన్వాయ్ గా నాంపల్లి పట్టణ వీధుల్లో తిరుగుతూ... ప్రజలను పలకరించడంతో నిజంగా ముఖ్యమంత్రి మరియు మంత్రులు నాంపల్లి కి వచ్చారా అన్నట్లుగా ప్రజలందరూ ఎంతో ఆసక్తితో తిలకించారు. అంగడి బజార్లో తెలంగాణ తల్లికి, చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, డీఈవో, ఎంఈఓ లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది. స్వపరిపాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ స్వపరిపాలన దినోత్సవం లో సీఎంగా కర్నాటి కార్తీక్, డిప్యూటీ సీఎం వీ. ధనుష్, పి. వైష్ణవి, శాసనసభ స్పీకర్ గా కర్నాటి భువన, రాష్ట్ర గవర్నర్ కే. భవ్య శ్రీ, మాజీ సీఎం కేసీఆర్ గా వి.చరణ్, మంత్రులుగా ఎం.డి. సుహాన, వి శ్రీజ, డి శ్రీజ, ఎన్. అక్షిత, కె. నికిత, డి రాజేశ్వరి, రూప శ్రీ, ఏ.వర్షిని ,ఎం.రమ్య, ఎమ్మెల్యేగా ఏ. అరవిందు, ఎం. యశ్వంతు, చరణ్ రెడ్డి, బి. శివ, కలెక్టర్ గా కే.సంధ్య, డీఈవోగా ఎన్. సాయి హర్షిత, ఎమ్మార్వో ఈ అభిలాష్, కరస్పాండెంటుగా కె.రోహిత్, హెచ్ఎం గా ఏ. అఖిల్, తమ తమ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశం, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిచి ఉన్నతంగా ఎదగాలి సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి







దేవరకొండ, మార్చి 7 (వార్త వేదిక సూర్య):

విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిచి ఉన్నతంగా ఎదగాలని కొండమల్లేపల్లి గ్రామ సర్పంచ్ పసునూరు యుగేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లిలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో నిర్వహించిన కల్చరల్ మహోత్సవ్ 2026 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలలో విద్యతో పాటు ఇలాంటి కల్చరల్ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన మానసిక ప్రశాంతత ఏర్పడి చదువుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సమాజంలో జరుగుతున్న పలు అఘాయిత్యాలను, చెడును ప్రదర్శన రూపంలో చూపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు సర్పంచ్ ఉప సర్పంచ్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మా వెంకటయ్య, పాఠశాల కరస్పాండెంట్ కట్టా వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరు వేమన రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌కు అండగా రష్యా

న్యూఢిల్లీ, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ కారణంగా ఇంధన సరఫరాకు ఆటకం ఏర్పడింది. ఇరాన్ ఆర్మూజ్ జలసంధిని మూసివేసింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వందలాది నౌకలు నిలిచిపోయాయి. మరోవైపు ఇరాన్ దాడితో గల్ఫ్ దేశాల్లో ఆయిల్ ఉత్పత్తి, సరఫరాకు అంతకాయం కలిగింది. దీంతో ప్రపంచంలో అతిపెద్ద ఆయిల్ దిగుమతిదారులు అయిన చైనా, భారత్‌తోపాటు యుపోపియన్ యూనియన్‌పై ప్రభావం పడనుంది. ఇప్పటికే ఆయిల్ ధరలు పెరిగాయి. ఈ ప్రభావం భారత్, చైనాపై ఎక్కువగా ఉండనుంది. దీంతో ఈ రెండు దేశాలు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తున్నాయి.భారత్ తన ఇంధన అవసాల్లో 85 శాతం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంది. ఇందులో 60 శాతం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి అవుతుంది. ఆర్మూజ్ జలసంధి మూసివేసిన నేపథ్యంలో ఈ 60 శాతం దిగుమతి నిలిచిపోయింది. ప్రస్తుతం దేశంలో 20 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ దిగుతులపై భారత్ గల్ఫ్ దేశాలతో సంప్రదింపులు జరుపుతోంది. మరోవైపు రష్యాతో చర్చలు జరుపుతోందియుద్ధం కారణంగా ఏర్పడిన ఆయిల్ కొరతను తీర్చేందుకు రష్యా ముందుకు వచ్చింది. అతిపెద్ద చమురు దిగుమతిదారులు అయిన భారత్, చైనాకు అవసరమైన ఆయిల్ సరఫరాకు సిద్ధమని తెలిపింది. లోటు చమురును తామే పూడుస్తామని వెల్లడించింది. అమెరికా ఒత్తిడితో ఇటీవలే భారత్ రష్యా ఆయిల్ దిగుమతి తగ్గించింది. కానీ ప్రస్తుత యుద్ధ పరిస్థితులతో అమెరికా ఒత్తిడిని పక్కన పెట్టింది. దేశ అవరసాలకే ప్రాధాన్యం ఇచ్చింది. రష్యా ఆయిల్ దిగుమతులు పెంచేందుకు సిద్ధమైంది.

## గామాలపాడులో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

పల్నాడు, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో ఐదుగురు సీఐలు, పదిమంది ఎస్సైలు మరియు పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో అనుమానాస్పద ప్రాంతాలను తనిఖీ చేస్తూ ఇళ్లను, వాహనాలను పరిశీలించారు. తనిఖీల సమయంలో సరైన పత్రాలు లేని సుమారు 40 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే పలుగులు, గొడ్డళ్లు వంటి ప్రమాదకర ఆయుధాలను కూడా పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాలపై పోలీసులు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, సమాజానికి కూడా తీవ్ర నష్టం కలిగిస్తుందని వివరించారు. మాదక ద్రవ్యాల నివారణ కోసం గ్రామస్తులు సహకరించాలని పోలీసులు కోరగా, గ్రామస్థులు డ్రగ్స్కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడటం కోసం ఇలాంటి చర్యలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. పోలీసుల అవగాహన కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి సిఐ భాస్కర్, ఎస్సైలు గామలపాడు గ్రామ పెద్దలు శంకర శెట్టి సుబ్బారావు సుంకర శ్రీనివాసరావు సాంబ తదితరులు పాల్గొన్నారు.





# చెత్త కుప్పలతో ప్రజలు ఇబ్బందులు

**వెంటనే తొలగించాలని**

**టిడిపి నాయకుడు విజయ్ కుమార్ డిమాండ్**

మైలర్ దేవ్ పల్లి, మర్చి 7 (వార్త వేదిక సూర్య) :

అత్తాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో కొరవడిన పారిశుధ్య నిర్వహణ స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. ప్రధాన రహదారులు, కూడళ్లు మరియు బస్తీలలో ఎక్కడ చూసినా పేరుకుపోయిన చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసనలు



వ్యాపించడంతో పాటు దోమల పెరుగుదల కూడా అధికమై ప్రజలు అనేక రకాల వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి నాయకుడు ఉస్కెమూరి విజయ్ కుమార్ శనివారం మధుబన్ కాలనీ, ఆప్కో కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి చెత్త సమస్యను పరిశీలించారు. ముఖ్యంగా మధుబన్ చౌరస్తా వద్ద పేరుకుపోయిన చెత్తను, ఆప్కో కాలనీలో పేరుకుపోయిన చెత్త కుప్పలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ మహానగరం విస్తరణపై అధికారులు చూపుతున్న ఉత్సాహం పారిశుధ్య నిర్వహణపై ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. పేదలు నివసించే కాలనీలు, బస్తీలలో సక్రమంగా పారిశుధ్య పనులు నిర్వహించకపోవడంతో సమస్య మరింత జఠిలంగా మారిందని తెలిపారు.మధుబన్ కాలనీ ప్రధాన రహదారి కూడలిలో రోజుల తరబడి చెత్త తొలగించకపోవడం, ఆప్కో కాలనీ వంటి ప్రాంతాలను పట్టించుకోకపోవడం పారిశుధ్య విభాగం నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజల ప్రాణాలకు హాని కలిగించేలా పేరుకుపోతున్న చెత్త కుప్పలను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బస్తీలు, కాలనీలు మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చెత్త తొలగింపు ప్రక్రియను నిరంతరం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సత్తిబాబు, దుర్గారావు, సాయిబాబా, రాజు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో ఊహించని ఘటన

విజయవాడ, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

పోలీసుల కార్డాన్ సెర్చ్ సందర్భంగా అనుకోని ఘటన ఎదరయింది. స్థానిక బాలాజీ హోటల్ లో పోలీసులపై కాల్పులు జరిపేందుకు దుండగుడు ప్రయత్నం చేసాడు. ట్రిగ్గర్ లాక్ కావడంతో అదృష్టవశాత్తు బుల్లెట్ బయటికి రాలేదు.

దాంతో ప్రమాదం తప్పింది. పోలీసులు వెంటనే దుండగుడిని పట్టుకుని అతని వద్ద ఉన్న 9 ఎం ఎం తుపాకి.. ఐదు బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్

**3500 కోట్ల నష్టం..440 కోట్ల జప్తు**

విజయవాడ, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో రూ.441.63 కోట్ల విలువైన చర, స్థిర ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసింది. కేశిరెడ్డి రాజశేఖర రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, అనుబంధ సంస్థలు, బూనేటి చాణక్య, వాసుదేవ రెడ్డి బంధువులు, ఇతర వ్యక్తులు, సంస్థలకు చెందిన ఆస్తులను మనీలాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం స్వాధీనం చేసుకుంది. జప్తు చేసిన ఆస్తుల్లో బ్యాంకు నిల్వలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, భూములు, ఇతర స్థిరాస్తులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రాష్ట్ర సీఐడీ నమోదు చేసిన కేసును ఆధారంగా చేసుకుని ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. మద్యం విధానంలో అవకతవకల వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.4,000 కోట్ల నష్టం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.2019కి ముందు రాష్ట్రంలో మద్యం వ్యాపారం పారదర్శకంగా, సాఫ్ట్‌వేర్ ఆధారిత వ్యవస్థ ద్వారా నడిచేది. కొనుగోలు నుంచి విక్రయాల వరకు ప్రతి దశను డిజిటల్‌గా నమోదు చేసేవారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం రిటైల్ మద్యం దుకాణాలను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించింది. ఈ సమయంలో ఆటోమేటెడ్ వ్యవస్థను నిలిపివేసి మాన్యువల్ విధానాన్ని అమలు చేసినట్టు దర్యాప్తులో బయటపడిందని పేర్కొంది. దీంతో సరఫరా ఆర్డర్లు జారీ చేసే విషయంలో అధికారులకు విస్తృత స్వేచ్ఛ లభించిందని ఈడీ తెలిపింది.మాన్యువల్ విధానాన్ని ఉపయోగించి మార్కెట్‌లో ఉన్న కొన్ని ప్రముఖ మద్యం బ్రాండ్లను పక్కన పెట్టారని దర్యాప్తులో తేలింది. అదే సమయంలో కొందరు ఇష్టమైన బ్రాండ్లకు అధిక ప్రాధాన్యం ఇచ్చి సరఫరా ఆర్డర్లు మంజూరు చేసినట్టు వెల్లడైంది. అదే పేర్లతో పోలి ఉండే కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టి వాటి ధరలను కృత్రిమంగా పెంచారని ఈడీ పేర్కొంది. దీంతో డిస్టిలరీలకు అధిక లాభాలు వచ్చి అవి లంచాల రూపంలో తిరిగి సిండికేట్ సభ్యులకు చేరినట్టు వెల్లడయింది.సరఫరా ఆర్డర్లు పొందేందుకు డిస్టిలరీలు ఒక్కో కేసు ధరలో 15 నుంచి 20 శాతం వరకు కిక్‌బ్యాక్‌లు చెల్లించాల్సి వచ్చిందని దర్యాప్తులో తేలింది. చెల్లించేందుకు నిరాకరించిన తయారీదారులపై ఒత్తిడి తెచ్చి చెల్లింపులు నిలిపివేయడం, ఆర్డర్లు తిరస్కరించడం వంటి చర్యలు తీసుకున్నట్టు వెల్లడైంది. ఈ వ్యవహారాలకు సంబంధించిన సమాచారాన్ని దాచేందుకు ఎన్‌క్రిప్టెడ్ వాయిస్ కాల్స్, సిగ్నల్ వంటి యాప్‌లను ఉపయోగించినట్టు ఈడీ తెలిపింది. ఇందులో బూనేటి చాణక్య , ముప్పిడి అవినాష్ అలియాస్ సుమిత్, మహ్మద్ సైఫ్ వంటి వారు కీలక పాత్ర పోషించినట్టు పేర్కొంది.కేశిరెడ్డి రాజశేఖర రెడ్డి నేతృత్వంలోని సిండికేట్ రాష్ట్రంలో మద్యం కొనుగోలు--పంపిణీ వ్యవస్థను ప్రభావితం చేసి బహుకోట్ల కుంభకోణం నిర్వహించినట్టు ఈడీ పేర్కొంది."ఆ్రాదీజూ కొనుగోలు ప్రక్రియలో జోక్యం చేసి రాష్ట్ర ఖజానాకు సుమారు రూ.3,500 కోట్ల నష్టం కలిగించినట్టు దర్యాప్తులో తేలింది. సిండికేట్ సభ్యులు కిక్‌బ్యాక్‌ల రూపంలో సుమారు రూ.3,500 కోట్ల వరకు వసూలు చేసినట్టు గుర్తించింది.కొన్ని డిస్టిలరీలను నియంత్రణలోకి తీసుకుని వాటి ద్వారా అక్రమ ఆదాయం సృష్టించినట్టు ఈడీ తెలిపింది. అదాన్ డిస్టిలరీ ప్రైవేట్ లిమిటెడ్, లీలా డిస్టిలరీలు, యూ.వి. డిస్టిలరీలు వంటి సంస్థలకు అధిక వ్యాపారం కల్పించినట్టు పేర్కొంది. మద్యం రవాణా టెండర్‌ను సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించి గతంతో పోలిస్తే ఎక్కువ ధరలు చెల్లించినట్టు కూడా వెల్లడించింది. ఆ కాంట్రాక్టు ఆదాయంలో కొంత భాగాన్ని ఇతర సంస్థల ద్వారా మనీలాండరింగ్ చేసినట్టు గుర్తించింది.కొన్ని డిస్టిలరీలు ముడిసరుకు, ప్యాకేజింగ్ సరఫరా పేరుతో కల్పిత కంపెనీలను ఉపయోగించి నిధులను నగదుగా మార్చినట్టు ఈడీ తెలిపింది. ఈ అక్రమ నిధులను భూములు కొనుగోలు చేయడం, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు చేపట్టడం వంటి మార్గాల్లో పెట్టుబడిగా మార్చినట్టు వెల్లడించింది. ఇందుకోసం ఈశాన్వి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, ఈడి ఎంటర్‌టైన్‌మెంట్, యూని కార్పొరేట్ సొల్యూషన్స్, ట్యాగ్ డెవలపర్స్ వంటి సంస్థలను వినియోగించినట్టు తెలిపింది.కొనుగోలు, సరఫరా విధానాలను ప్రభావితం చేసి సిండికేట్ నెలకు సుమారు రూ.100 కోట్ల వరకు అక్రమ ఆదాయం పొందినట్టు దర్యాప్తులో తేలింది. ఈ నగదు కిక్‌బ్యాక్‌లను హైదరాబాద్‌లోని వివిధ ప్రదేశాల్లో నిల్వ ఉంచినట్టు కూడా గుర్తించింది. ఇప్పటివరకు దర్యాప్తులో రూ.1,048.45 కోట్ల మనీ ట్రైల్ గుర్తించినట్టు ఈడీ వెల్లడించింది. ఇందులో నగదు, బంగారం రూపంలో చెల్లించిన కిక్ బ్యాక్ లు, డిస్టిలరీల నియంత్రణ, మద్యం రవాణా ద్వారా వచ్చిన లాభాలు ఉన్నాయి.ఈ అక్రమ ఆదాయంతో ఆస్తులు కొనుగోలు చేసి వ్యక్తిగత లాభాల కోసం వినియోగించినట్టు తేలింది. కేసులో ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది.

# అంతా ఫీల్ గుడ్ కాదా..

విజయవాడ, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

కృష్ణా జిల్లా తిరువూరు నియోజకవర్గంలో గత కొంతకాలంగా సాగుతున్న రాజకీయ వివాదాలకు ఎట్టకేలకు తెరపడింది. కొలికపూడితో మంతెన సత్యనారాయణ రాజు భేటీ అయి, పార్టీలో దీనిపై ఉన్న సీరియస్ నెస్, రాజకీయంగా కలిగే నష్టాలను చర్చించారు. ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపూడి మధ్య కొనసాగుతున్న వివాదాన్ని పరిష్కరించారు. అనంతరం ఈ వివాదాలపై తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు స్పందించారు. తిరువూరులో నియోజకవర్గంలో నెలకొన్న విభేదాలన్నీ ముగిసినట్లేనని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన పరిణామాలు పార్టీ ప్రతిష్ఠకు ఏవైనా ఇబ్బందులు కలిగించి ఉంటే తాను చింతిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు మళ్లీ రిపీట్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.అధికార ప్రోటోకాల్, పరస్పర గౌరవం గురించి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో ఎంపీకి ఇవ్వాల్సిన గౌరవాన్ని ఖచ్చితంగా ఇస్తానని, అదే సమయంలో ఆయన నుంచి కూడా తాను అదే గౌరవాన్ని ఆశిస్తున్నానని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం కులం కార్డును వాడటం తన అభిమతం కాదని, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తన ప్రాణాలకు ముప్పు ఉందని గురువారం ఆరోపించారు. నెమలి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కళ్యాణోత్సవం సందర్భంగా జరిగిన ఘటనను ఉటంకిస్తూ, తనపై దాడి చేసి చంపేందుకు పక్కా ప్రణాళిక జరిగిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎంపీ కార్యాలయం నుంచే మధ్యాహ్నం నుండి జనాన్ని సమీకరించాలని ఆదేశాలు వెళ్లాయని, తనను లక్ష్యంగా చేసుకుని ఈ కుట్ర పన్నారని చేసిన వ్యాఖ్యలపై టీడీపీ అధిష్టానం స్పందించింది. ఇది వ్యక్తిగతంగానే కాదు, పార్టీకి నష్టం కలిగిస్తుందని.. విభేదాలు మంచిది కాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.రక్షణ కల్పించాల్సిన పోలీసు యంత్రాంగం తీరుపై కూడా ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిఘా వర్గాల ద్వారా తన గన్ మెన్‌కు ముందస్తు హెచ్చరికలు అందినప్పటికీ, తనకు కనీసం ఒక అదనపు కానిస్టేబుల్‌ను కూడా భద్రతగా కేటాయించలేదని ఆయన ప్రశ్నించారు. నెమలి వేణుగోపాల స్వామి ఆలయ కళ్యాణం సమయంలో కరెంట్ తీసివేసి చీకట్లో తనపై దాడి చేయాలని ప్లాన్ చేశారని, అయితే పోలీసులు అందుకు నిరాకరించడం వల్ల ప్రమాదం తప్పిందని తనకు సమాచారం ఉందని ఆయన వెల్లడించారు.తన కారు అద్దాలు పగలగొట్టి, టైర్ల గాలి తీసి తనను అడ్డుకుని భౌతిక దాడి చేయాలని చూశారనే స్పష్టమైన ఆధారాలు తన వద్ద ఉన్నాయని కొలికపూడి శ్రీనివాసరావు మీడియాతో చెప్పారు. ఒక అధికార పార్టీ ఎమ్మెల్యే అయ్యుండి కూడా తనకు భద్రత కల్పించడంలో వైఫల్యం చెందడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు తిరువూరు నియోజకవర్గంలో రాజకీయ ఉత్కంఠను మరింత పెంచాయి.

# ఘనంగా ఉద్యమి సభ్యత్వ నమోదు పండుగ

సి.బెళగల్, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

మండల కేంద్రంలో ఉద్యమి సభ్యత్వం గురించి ప్రజలకు కార్యకర్తలకు తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. జనసేన పార్టీ తరఫున నామినేటెడ్ పదవులు గాని పార్టీలో ఎదగాలంటే జనసేన పార్టీ సభ్యత్వము తప్పనిసరిగా ఉండాలి. జెండా పట్టుకుంటే సరిపోదు. జనసేన సభ్యత్వము తప్పనిసరిగా చేయించుకోవాలి. ఇలా చేసుకోవడం వలన రోడ్ యాక్సిడెంట్స్ మరణం జరిగిన లేక పాక్షికంగా అవయవాలు కోల్పోయినా ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ లభిస్తుంది. ఆ కుటుంబముకు ఆసరాగా ఉంటుంది. కావున పార్టీలో కండవ మోస్తూ సభ్యత్వం లేకపోతే నష్టపోయే పరిస్థితి ఉంది. కాబట్టి తప్పనిసరిగా జనసేన పార్టీ సభ్యత్వం చేసుకుంటే ఆ కుటుంబము లబ్ది పొందే అవకాశం ఉంది. ప్రతి జనసైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు పార్టీ సభ్యత్వం చేసుకోవాలని మండల నాయకులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పెమర దస్తగిరి, నిమ్మకాయల మద్దిలేటి, వాల్మీకి బాలముని, బాలచంద్ర గోపి తదితర ఉద్యమి సాధకులు పాల్గొన్నారు.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి

## ఏపీ రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు

కొత్తపల్లి, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

అమెరికా ఉత్పత్తులను భారతదేశంలోకి దిగుమతులు చేసి మన దేశ రైతుల పంటలకు గిట్టుబాటు ధర లేకుండా నష్టాలపాలు చేసే అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు రైతు సంఘం జిల్లా నాయకులు జి దాసు డిమాండ్ చేశారు శనివారం నాడు మండలంలోని శివపురం తపాలా కార్యాలయంలో రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు లేఖలు రాయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఒప్పందం అమెరికాకు లాభాదాయకమని ఆ దేశ వ్యవసాయ శాఖ మంత్రి బ్రూకె లెస్లీ రోలిన్స్ ప్రకటించారు మన ప్రధానమంత్రి గాని వ్యవసాయ శాఖ మంత్రి గాని నోరు మెదపడం లేదు కనీసం పార్లమెంటు సమావేశాలలో సైతం మాట్లాడడం లేదు ఈ ఒప్పందం వల్ల అమెరికా నుండి మన దేశానికి దిగుమతి అయ్యే పారిశ్రామిక వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు పూర్తిగా రద్దు అవుతాయి ఏటా తొమ్మిది లక్షల కోట్ల విలువైన వస్తువులు ఆహార పదార్థాలు దిగుమతి అవుతాయి గోధుమలు మొక్కజొన్న



ప్రత్తి సోయాబీన్ పండ్లు కూరగాయలు ప్రాసెస్ అయిన ఆహార పదార్థాలు పాల ఉత్పత్తులు ఎటువంటి సుంకాలు లేకుండా దిగుమతి కావడం వల్ల మన రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక నష్టాల పాలవుతారన్నారు ఈ ఒప్పందం అమలు లోకి వస్తే మన దేశంలో 11 కోట్ల రైతుల కుటుంబాలు 9 కోట్ల పాడి రైతుల కుటుంబాలు దివాలా తీస్తాయని మన దేశం నుండి ఎగుమతి అయ్యే వస్తువులపై 2.5% ఉన్న పన్ను 18 శాతానికి పెంచుతారని ఈ పనుల వల్ల మన రైతుల పండించిన మిర్చి పొగాకు రొయ్యలు శనగలు మామిడి ధరలు పడిపోయి రైతాంగం ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు మన దేశానికి రైతాంగానికి నష్టమైన భారత్– అమెరికా దయ పాక్షిక వాణిజ్య ఒప్పందంపై ప్రధానమంత్రి సంతకం పెట్టవద్దని ఆదేశించాలని రాష్ట్రపతికి ద్రౌపతి ముర్ముకు ఆంధ్రప్రదేశ్ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో లేఖలు రాయడం జరిగింది అన్నారు కేంద్ర ప్రభుత్వం ఎ20 50 ప్రకారం రైతుల పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వకపోగా కేరళ ప్రభుత్వం వరికి ఇచ్చే బోనస్ ని నిలిపివేయాలని కేంద్ర ఆర్థిక శాఖ ఆదేశించడం దుర్మార్గమన్నారు ఇప్పటికైనా అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు ఎంపీటీసీ శివన్న జైలాన్ భాష భరత్ బక్కన్న శంకర్ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

## మేఘారెడ్డి

వనపర్తి, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో పాల్గొని. పలు అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశాలలో శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని పలు అంశాలను ప్రస్తావించరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహం. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మహబూబ్నగర్ శాసనసభ్యులు ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి .వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ .మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఊబేదుల్ల కోత్వాల్ .రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి.ఐదు జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.అటవీ శాఖకు సంబంధించిన చిన్న సమస్యల పైన అధికారులు ప్రత్యేక దృష్టి సారించకపోవడంతో అవి ఏళ్ల తరబడిగా అపరిష్కృతంగానే ఉంటున్నాయని ఆయన మంత్రిగారు దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా హాస్పిటల్స్‌లో అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే వారిని హైదరాబాద్ సిఫారసు చేస్తున్నారని ఆస్పత్రులలో కావలసిన అన్ని సదుపాయాల ఏర్పాటు కోసం మంత్రిగారి దృష్టి సారించారని ఆయన కోరారు. సమృద్ధిగా యూరియా ఉన్న చిన్న చిన్న సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆన్లైన్ బుకింగ్ లాంటి వాటిపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి బేస్మెట్‌లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో పూర్తిస్థాయి అవగాహన లేదని లబ్ధిదారులకు అందుకు సంబంధించిన అవగాహన కల్పించేలా చూడాలని ఆయన సూచించారు.వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ సరఫరాలో కొన్ని ప్రాంతాల్లో ఒకలాగా మరికొన్ని ప్రాంతాల్లో ఇంకోలా ఉందని అలాంటి సమస్య లేకుండా సంబంధిత అధికారులు పరిష్కరించాలన్నారు.ప్రజా రవాణాలకు సంబంధించి ఆటోలలో ఇతరత్రా రవాణా వాహనాలలో ఎక్కువమందిని కూర్చోబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయంలో ఎక్కువమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈూ అధికారులు దృష్టి సారించి ప్రమాదాల నివారణ పై చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.





# బహిరంగ వేలం పాట

కౌతాళం, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

కౌతాళం మండల పరిధిలో గ్రామం నందు పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి నరసింహ ఉరుకుంద వీరన్న స్వామి దేవస్థానంలో నిర్వహించిన బహిరంగ వేలంపాట ద్వారా భారీగా ఆదాయం పెరిగింది ఏడది పాటు భక్తులు సమర్పించిన తలనీలాలు చేసుకునేందుకు ఆన్లైన్లో బహిరంగ వేలం పాటలకు దేవాలయం శాఖ అధికారి వెంకటేశ్వర్లు అధ్వరంలో డిపోటీ కమిషనర్ వాణి పిలుపునిచ్చారు అదేవిధంగా ఉరుకుంద ఉప చైర్మన్ అయ్యప్ప వేలం పాటలో పోటీ పోటీగా పాటదారులు పోలోగనడంతో దేవాలయానికి ఈ ఏడాది రూ 2.07.45000లకు రాజు ఎంటర్ ప్రైజెస్ వారు బహిరంగ వేలం పాట ద్వారా దక్కించుకున్నారు ఆన్లైన్ టెండర్ దారులు నిబంధనల ప్రకారం తమ అధికారులకు సమర్పించుకోవడంతో వాటిని దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం రద్దు చేసినట్టు డిప్యూటీ కమిషనర్ వాణి తెలిపారు, శివుడు టెండర్ ఎవరో చేసుకునే లేదన్నారు ఎలాంటి అవాంఛన్య సంఘటనలో జరగకుండా సీఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు మరియు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# కమలం చేతికి బీహార్

పాట్నా, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)


బిహార్‌లో రాత్రికి రాత్రి రాజకీయం మారిపోయింది. పదిసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకరారం చేసి 21 ఏళ్లుగా బిహార్‌కు దశ దిశ నిర్దేశించిన నితీశ్‌కుమార్ రాజకీయం రాష్ట్రంలో ముగిసింది. రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. మార్చి 5న నామినేషన్ వేశారు. నితీశ్‌కుమార్ ఢిల్లీ రాజకీయాలకు వెళ్లనున్నారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు అన్న చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రిగా ఆయన పూర్తికాలం ఉంటారని ఎన్నికల సమయంలో ప్రచారం చేశారు. కానీ 5వ తేదీన నితీశ్‌కుమార్ ట్విట్టర్‌లో ఒక పోస్టు పెట్టారు. రాజ్యసభకు నామినేసన్ వేస్తున్నట్లు పేర్కొన్నారు.మార్చి 4న వన్ ఆన్ మాల్ భవనంలో జరిగిన కీలక సమావేశం నితీశ్ నిర్ణయానికి మూలం. కేంద్ర మంత్రులు సంజయ్ ఝా, రామ్‌నాథ్ ఠాకూర్, విజయ్ కుమార్ చౌహాన్, బిజేంద్ర యాదవ్ పాల్గొన్నారు; అమిత్ షా ఫోన్‌లో చేరి ఆరోగ్యం, పరిపాలనా సవాళ్లపై చర్చించారు. ఇటీవల ఆయన వ్యవహార శైలి మార్పు, మతి సమస్యల ప్రచారం, ఐఏఎస్ అధికారుల ప్రభావం ప్రజల్లో అసంతృప్తి తెచ్చాయి. మార్చి 5న ఎక్స్ పోస్ట్‌లో రాజ్యసభ ప్రయాణాన్ని ప్రకటించారు.నితీశ్ కుమారుడు 40 ఏళ్ల ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ నిశాంత్ కుమార్‌ను ఉపముఖ్యమంత్రిగా చేసి పార్టీ ఐక్యత కాపాడాలని జేడీయూ వర్గాలు భావిస్తున్నాయి. రాజకీయ అనుభవం లేనప్పటికీ, తండ్రి వెంట తిరుగుతూ క్రమంగా ప్రజాధరణ సంపాదించాలని ప్రణాళిక. కుటుంబ పాలనకు వ్యతిరేకత ఉన్నా, పార్టీ స్థిరత్వం కోసం ఈ దీర్ఘకాల ప్రణాళిక రూపొందుతోంది. జేడీయూ శ్రేణులు నిశాంత్ ప్రజాధరణ లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఇక బీజేపీ ఖాతాలో మరో రాష్ట్రం రాబోతోంది. ప్రస్తుత ఉపముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి (నితీశ్ సమాజిక వర్గనేత), నిత్యానంద రాయ్ యాదవ్, దిలీప్ సైస్వాల్, విజయ్ కుమార్ సిన్హా సీఎం అవకాశాల్లో ముందున్నారు. బీజేపీ ఆధారంతో జేడీయూ మద్దతు ప్రభుత్వ ఏర్పాటుకు దారితీస్తుంది. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ ఇది నితీశ్ స్వచ్ఛంద నిర్ణయమని, భవిష్యత్ ప్రభుత్వానికి ఆయన మార్గదర్శకత్వం ఉంటుందని తెలిపారు. రాజ్యసభ స్థానం జేడీయూ ప్రభావాన్ని కొనసాగిస్తుందని ఆశ.అసెంబ్లీలో 249 స్థానాల్లో బీజేపీ 89, జేడీయూ 86, రామ్ విలాస్ పాశ్వాన్ పార్టీ 19, ఆర్ఎల్‌జేపీ 4 సాధించాయి. ఆర్ఎల్‌జేపీ బీజేపీలో విలీనం ప్రణాళిక ఆర్‌జేడీ చీల్చే అవకాశాన్ని అడ్డుకుంటుంది. ఈ మలుపుతో బీజేపీ మరో రాష్ట్రంలో సీఎం పదవి సాధించనుంది. రోహిణి ఆచార్యలు నితీశ్‌ను బీజేపీ 'కీలుబొమ్మ'గా విమర్శిస్తూ, మిత్రద్రోహానికి మూల్యం చెల్లించారని ఆరోపించారు. ఈ పరిణామం బీజేపీ బలోపేతానికి జేడీయూ బలహీనతకు దారితీస్తోంది.

# కార్డెన్ సెర్చ్‌లో కాల్పుల ఘటన

విజయవాడ, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

విజయవాడలో శనివారం తెల్లవారుజామున ఒక్కసారిగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు చేపట్టిన కార్డన్ సెర్చ్‌లో ఊహించని ఘటన చోటుచేసుకుంది. దీంతో ఒక్కసారిగా కలకలం రేగింది. నగరంలోని ప్రముఖ బాలాజీ హోటల్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులపైనే ఒక దుండగుడు తుపాకీతో కాల్పులు జరిపేందుకు ప్రయత్నించడం అందర్నీ షాక్‌కి గురి చేసింది. అదృష్టవశాత్తూ ట్రిగ్గర్ లాక్ అయిపోవడంతో బుల్లెట్ బయటకు రాలేదు, లేదంటే అక్కడ పెద్ద ప్రాణ నష్టమే జరిగి ఉండేదని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, జిల్లా వ్యాప్తంగా జరిగిన పోలీసు తనిఖీల అప్‌డేట్స్ ఏంటో చూద్దాం. విజయవాడ పోలీసు యంత్రాంగం నగరంలోని నేరస్తుల కదలికలపై నిఘా ఉంచేందుకు హోటళ్లు, లాడ్జీలలో తనిఖీలు చేస్తున్నారు. అదే సమయంలో అక్కడ ఉన్న ఒక అనుమానిత వ్యక్తిని పోలీసులు ప్రశ్నించేందుకు యత్నించారు. అతను ఒక్కసారిగా తన వద్ద ఉన్న తుపాకీని తీసి పోలీసులపై గురి పెట్టాడు. ట్రిగ్గర్ నొక్కేందుకు ప్రయత్నించినప్పటికీ, అది లాక్ అయిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి దుండగుడిని లొంగదీసుకున్నారు. అతని వద్ద నుంచి ఒక ప్రమాదకరమైన 9ఎంఎం పిస్టల్, ఐదు రౌండ్ల బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో ఆ వ్యక్తి తెలంగాణలోని వరంగల్ జిల్లాకు చెందిన వాడిగా గుర్తించారు. ప్రస్తుతం ఈగల్ టీమ్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అసలు అతను విజయవాడకు ఎందుకు వచ్చాడు? ఎవరిని లక్ష్యంగా చేసుకున్నాడు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కృష్ణా జిల్లాలోని పామర్రు ప్రాంతంలో కూడా పోలీసులు పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహించారు. హరిగోపాల్ నగర్ కాలనీలో తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి సుమారు 150 మంది పోలీసుల బృందం రంగంలోకి దిగింది. డీఎస్పీ ధర్మేంద్ర నేతృత్వంలో జరిగిన ఈ ఆపరేషన్ 11 మంది ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు ఇంటింటికీ వెళ్లి నివాసితుల ధ్రువీకరణ పత్రాలను క్షణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 30 టూవీలర్స్ పోలీసులు సీజ్ చేశారు. ప్రజల రక్షణ కోసమే ఈ తనిఖీలు చేస్తున్నామని, నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని అధికారులు కోరుతున్నారు. కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఈగల్ ఎస్పీ మహేశ్వర రాజు ఆదేశాల మేరకు ఈ కార్డన్ సెర్చ్‌లు నిర్వహిస్తున్నట్టు డీఎస్పీ ధర్మేంద్ర వెల్లడించారు. అనుమానిత వ్యక్తుల కదలికలపై డేగ కన్ను ఉంచామని, శాంతిభద్రతలు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విజయవాడలో జరిగిన కాల్పుల ప్రయత్నం ఘటనలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చి హోటళ్లలో బస చేస్తున్న వారి వివరాలపై ప్రత్యేక నిఘా పెంచారు. సామాన్య ప్రజలు కూడా తమ చుట్టు పక్కల ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలనే అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంకాళమ్మ ఆలయ పాలకమండలి ప్రమాణస్వీకారం



తిరుపతి, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

అంకాళమ్మ ఆలయ పాలకమండలి ఛైర్మన్‌గా కొండా రాజ్ మోహన్, సభ్యులుగా మరో ఎనిమిది మంది శనివారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల పాలకమండలిని ప్రభుత్వం ప్రకటించగా శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో ప్రమాణస్వీకమహోత్సం జరిగింది. జనసేన నాయకులు కొండా రాజ్ మోహన్ ఛైర్మన్ సభ్యులు ఎన్నుకున్నారు. వీరి చేత ఆలయ ఈఓ మునిశంకర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎన్డీఏ కూటమి నేతలు, పాలకమండలి సభ్యులు భాగవతుల జయలక్ష్మీ, గాయత్రి, రేవతి, దస్తగిరి రెడ్డి, రాజేష్, మాలతి, పుష్పావతి, పవన్ కుమార్‌లు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తిభావంతో ఆలయ అభివృద్ధికి పాలకమండలి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. తిరుపతి పుణ్యక్షేత్రం ఎన్నో ఆలయాలకు నిలవని ఆయన అన్నారు. తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి టిటిడి ఇతోధిక సాయం అందిస్తున్నదని ఆయన చెప్పారు. ఇదే రీతిలో దేవాదాయశాఖ పరిధిలోని మరో నాలుగు ఆలయాల అభివృద్ధికి టిటిడి సాయం అందించేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఆలయాల పాలకమండల్లలో సామాజిక సమతుల్యతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు, మంత్రి నారా లోకేష్ లు ప్రాధాన్యమిచ్చారని ఆయన చెప్పారు. ఎన్డీఏ కూటమిని కలిసి కట్టుగా పని చేస్తున్నదని ఆయన చెప్పారు. కూటమిలో చిచ్చు పెట్టేందుకు కొన్ని దుష్టశక్తులు చూస్తున్నాయని వారి పాచికలు పారవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్, బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, టిటిడి పాలకమండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్‌లు కృష్ణయాదవ్, పులుగోరు మురళీ, బిజి కృష్ణ యాదవ్, పుష్పావతి, జనసేన కార్పోరేటర్లు ఎస్ కే బాబు, సికే రేవతి, క్రికెట్ విజయ్, రాజా రెడ్డి, అజయ్ కుమార్, తాళ్ళపాక పెద్దగంగమ్మ గుడి పాలకమండలి ఛైర్పర్సన్ వేదవతి రాయల్, సభ్యులు బుజ్జిబాబు, సానె శ్రీనివాస్, కొత్తవీధి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ పాలకమండలి ఛైర్మన్ వినోద్ రాయల్ తదితరలు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లాలో గిరిజనుల జాతర

వరంగల్, మార్చి 7 (వార్త వేదిక సూర్య):

మహబూబాబాద్ జిల్లాలో గిరిజనుల జాతర మొదలయింది. నిండు పున్నమి కాంతుల్లో అడవి తల్లి పులకిస్తోంది. డోలు వాయిద్యాల మోత, శివసత్తుల పూనకాల మధ్య మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎంచగూడ గ్రామంలో వెలిసిన 'కొమ్మాలమ్మ' జాతర భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. మేడారం సమ్మక్క–సారలమ్మల తరహాలోనే గిరిజనులు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే ఈ వనదేవతకు 11వ శతాబ్దం నాటి ఘనమైన చరిత్ర ఉంది. సాధారణంగా దైవం అంటే విగ్రహ రూపంలో ఉంటారు. కానీ, కొమ్మాలమ్మ తల్లి ఇక్కడ కత్తి రూపంలో దర్శనమివ్వడం ఒక విశిష్టమైన సంప్రదాయం. ఆదివాసీ దేవతలందరిలో కెల్లా పెద్ద దేవతగా కొమ్మాలమ్మను కొలుస్తారు. ఒకప్పుడు గోదావరి తీరంలో వెలిసిన ఈ తల్లి, కాలక్రమేణా 'వాసం' వంశీయుల ఆరాధ్య దైవంగా ఎంచగూడ ప్రాంతానికి చేరుకుంది. ఈ దైవానికి యాలం,ఆలూరి వంశీయులు ప్రధాన పూజారులుగా వ్యవహరిస్తారు. పూర్వం ఈ ఖడ్గాన్ని తిరిగి గోదావరి ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేయగా, అరిష్టాలు సంభవించడంతో భక్తులు భయపడి తిరిగి ఎంచగూడలోనే ప్రతిష్టించారని చరిత్ర చెబుతోంది.కొమ్మాలమ్మ కేవలం దేవత మాత్రమే కాదు, ఆదివాసీల పాలిట ఒక ప్రకృతి శాస్త్రవేత్తగా విరాజిల్లుతోంది. రాబోయే ఏడాది వర్షాలు ఎలా ఉంటాయో తల్లి ముందే హెచ్చరిస్తుందని భక్తుల నమ్మకం. గద్దెపై ఉన్న ఖడ్గానికి తగిలించిన వెండి కంకణాలు కదిలి గలగలమంటూ శబ్దం చేస్తే ఆ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, ఒకవేళ కంకణాలు బిగుసుకుపోయి నిశ్శబ్దంగా ఉంటే వర్షాలు తక్కువని గిరిజనులు భావిస్తారు. వర్షాలు లేని సమయంలో ఆదివాసీ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు చేస్తే కచ్చితంగా వానలు కురుస్తాయని వారి ప్రగాఢ విశ్వాసం. అందుకే అత్యంత భక్తి విశ్వాసాలతో దీనిని జరపుకుంటారు.సమ్మక్క సారలమ్మలకు బెల్లాన్నిసమర్పించినట్లుగా, కొమ్మాలమ్మ తల్లికి వెండి కంకణాన్ని కానుకగా సమర్పించడం ఇక్కడి ప్రధాన ఆచారం. ముఖ్యంగా సంతానం లేని వారు తల్లిని వేడుకుంటే ఫలితం నిశ్చయమని భక్తుల నమ్మకం. కోరిక తీరిన దంపతులు తమ కృతజ్ఞతగా తల్లికి వెండి కంకణాలను సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.ప్రతి రెండేళ్లకు ఒకసారి కోనాపురం అడవుల నుండి సేకరించిన ప్రత్యేక వెదురు కంకలు, ఎర్రని జెండాలు ఈ జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. సమ్మక్క బండారి వంశానికి చెందిన వారు కాగా, కొమ్మాలమ్మ కూడా అదే బండారి వంశీయుల మహాశక్తిగా పూజలందుకోవడం విశేషం. అగ్ని రూపంలో గద్దెపైకి చేరే వనదేవత, అడవి బిడ్డల కష్టాలను తీర్చే కల్పవల్లిగా వెలుగొందుతోంది.

# హస్తిన కాలింగ్...

హైదరాబాద్, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీకి పిలవడం ఇప్పుడు హస్తం పార్టీలోనే కాదు పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మొన్న వికారాబాద్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ..స్థానిక ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఢిల్లీ వచ్చి కలవమని చెప్పారట. పార్టీ శిక్షణా తరగతుల వేదికైన వికారాబాద్ నియోజకవర్గానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యేగా ఉన్నారు. దీంతో ఆయన రాహుల్ గాంధీకి స్వాగతం పలకడంతో పాటు వీడ్కోలు చెప్పేందుకు హెలిప్యాడ్ దగ్గరికి వెళ్లిన సందర్భంగా..ప్రసాద్ కుమార్‌తో మాట్లాడిన రాహుల్ ఢిల్లీకి వచ్చి కలవమని ప్రత్యేకంగా చెప్పారని తెలుస్తోంది.స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను రాహుల్ గాంధీ ఎందుకు ఢిల్లీకి పిలిచారన్నదానిపై గాంధీభవన్ వర్గాల్లో రకరకాలుగా చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, అందులోనూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ స్వయంగా ఢిల్లీ రమ్మని స్పెషల్‌గా స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను పిలిచారంటే సమ్‌థింగ్ ఈజ్ దేర్ అన్న టాక్ వినిపిస్తోంది. ఏదో బలమైన కారణం లేకుండా రాహుల్ ఎవరినీ ఢిల్లీకి వచ్చి కలవాలని చెప్పరని, అలాంటిది స్పీకర్ పదవిలో ఉన్న ప్రసాద్ కుమార్‌ను హస్తినకు రావాలని పిలిచారంటే కచ్చితంగా ఏదో ఉందని హస్తం పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు.ఈ మధ్య స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాలా బిజీగా ఉంటున్నారు. పార్టీ ఫిరాయింపు కేసులను విచారిస్తున్నారాయన. సుప్రీంకోర్టు డైరెక్షన్స్‌తో జంపింగ్ ఎమ్మెల్యేల విచారణను స్పీడప్ చేసిన స్పీకర్ ఇప్పటికే 8 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ ఇచ్చారు. ఇక కడియం శ్రీహరి విచారణ పూర్తి కాగా తీర్పును రిజర్వ్ చేశారు. మరోవైపు ఇంకా దానం నాగేందర్ కేసు తుది విచారణను బాకీ ఉంది. ఇలా పార్టీ ఫిరాయింపుల కేసు విచారణతో స్పీకర్ ప్రసాద్ కుమార్ బాగా విసిగిపోయారనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది.8 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ ఇవ్వడంపై ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ స్పీకర్ తీరుపై విమర్శలు గుప్పిస్తోంది. ఇక మరో ఇద్దరు ఎమ్మెల్యేలపై ఎలాంటి తీర్పు ఇస్తారన్న దానిపై రాజకీయవర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ వ్యవహారమంతా స్పీకర్ ప్రసాద్‌కు హెడెక్‌గా మారిందట. ఇలాంటి సిచ్యువేషన్‌లో రాహుల్ గాంధీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను ఢిల్లీకి పిలవడం వెనుక రీజనేంటన్నదానిపై ఉత్కంఠ నెలకొందిపార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్స్‌పై విచారణ క్లైమాక్స్‌కు చేరుకున్న నేపథ్యంలో ఆ అంశంపై చర్చించేందుకు పిలిచి ఉంటారా అన్నదానిపై గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

ఇక మంత్రివర్గంలో ఇంకా రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా మంత్రి పదవి ఆశిస్తున్నారటమంత్రివర్గ విస్తరణ జరిగినప్పుడు ప్రసాద్ కుమార్ హైకమాండ్ కు లేఖ రాశారు. కానీ అప్పుడు క్యాబి నెట్‌లో ఆయనకు చోటు దక్కలేదు. అయితే ఒకవేళ ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై డిస్కస్ చేస్తే..రాహుల్‌తో భేటీ తర్వాత స్పీకర్ నిర్ణయం ఎలా ఉండబోతోంది? మంత్రి వర్గంలో చోటు కోసమైతే గడ్డం ప్రసాద్ ప్లేస్‌లో స్పీకర్ అయ్యేదెవరనేది కూడా చర్చనీయాం శంగా మారింది. ప్రసాద్‌కుమార్‌ను క్యాబినెట్‌లోకి తీసుకుంటే.. ఇప్పటికే మంత్రివర్గంలో ఉన్న ముగ్గురు ఎస్సీ ఎమ్మెల్యేల్లో ఒకరికి స్పీకర్ పదవి కట్టబెట్టే అవకాశం ఉందంటున్నారు. రాహుల్‌తో స్పీకర్ భేటీ తర్వాత ఏం జరగబోతోందో చూడాలి.

# పెళ్లిళ్లు..ఓదార్పులేనా...

కడప, మార్చి 7 (వార్తా వేదిక సూర్య)

గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగినా వెళ్లి బాధితుల్ని పరామర్శించేవారు. కానీ ఇప్పుడు ఆయన రూట్ మారిపోయింది. ఘోర విషాదాలు జరిగినా పట్టించుకోవడం లేదు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలను ఓదార్చడానికి పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. పార్టీ నేతలు అరెస్టు అయితే యాత్రగాతో వెళ్లి పరామర్శలు చేస్తున్నారు. అదికూడా కొంత మంది కే. మిగిలిన వారిని ఇంటికి పిలిపిచుకుని ఓదారుస్తున్నారు. ఇక ప్రజాసమస్యలు.. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే మాత్ర అసలు వెళ్లడం లేదు. ఈ నెలలో రెండు, మూడు ఘోర విషాదాలు ఏపీలో జరిగాయి. ఒకటి కల్తీ పాల విషాదం, రెండు బాణసంచా విషాదం. ఉత్తరాధ్రలో డయోరియా వల్ల కూడా కొంతమంది చనిపోయారు. సాధారణంగా ఇలాంటివి జరిగినప్పుడుప్రతిపక్ష పార్టీలు హడావుడి చేస్తాయి. కానీ జగన్మోహన్ రెడ్డి అసలు పట్టించుకోలేదు జగన్ పరామర్సలు చేస్తారని వైసీపీ వర్గాలు అనుకున్నా.. ఈ వారం ఆయన పెళ్లిళ్లకు మాత్రమే పరిమితమయ్యారు. గత రెండేళ్లుగా జగన్ చేస్తున్నది ఇదే. వైసీపీ ఓడిపోయిన తర్వాత జగన్ రాజకీయం పూర్తిగా విజిటింగ్ ప్రొఫెసర్ తరహాలో జరుగుతోంది. వారానికి మూడు, నాలుగు రోజులు మాత్రమే తాడేపల్లిలో ఉంటున్నారు. బుధవారం వచ్చి శుక్రవారం బెంగళూరుకు వెళ్లిపోతున్నారు. ఈ సమయంలో ఓ ప్రెస్మీట్ లేకపోతే పార్టీ నేతలతో సమావేశం సందర్భంగా మాట్లాడి ఆ వీడియోలను విడుదల చేస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లిన సందర్భాలు తక్కువ. ఓ సారి చిత్తూరులో మామిడి రైతులకు సంఘిభావం తెలిపేందుకు వెళ్లారు. ఆ తర్వాత పార్టీ నేతల ఇళ్లకు పరామర్శలకే వెళ్లారు. జగన్మోహన్ రెడ్డి తన పర్యటనలను ఎక్కువగా రాజకీయ కారణాలకే పరిమితం చేస్తున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత జగన్ వైఖరిలో స్పష్టమైన మార్పు వచ్చిందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ప్రజలు తిరస్కరించారన్న భావనలో జగన్ ఉన్నారని .. ఆ అసంతృప్తి ఆయనలో ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అయితే జగన్ స్వయంగా తనకు నలభై శాతం ఓటు బ్యాంక్ ఉందని చెబుతూ ఉంటారు. ఆ కోణంలోనే ప్రజా సమస్యలపై గళమెత్తాల్సిన ప్రతిపక్ష హోదాలో ఉండి కూడా, ఆయన కేవలం ప్రెస్ నోట్లు, సోషల్ మీడియా పోస్టులకే పరిమితం కావడం పార్టీ క్యాడర్ ను అసంతృప్తికి గురి చేస్తోంది. అయితే వైసీపీ పెద్దలు మాత్రం మరో విధంగా స్పందిస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వైకాపా నాయకులపై కేసులు బనాయిస్తోందని, వారిని కాపాడుకోవడమే ప్రస్తుతానికి ప్రాధాన్యత అని జగన్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. 2019లో గెలిచిన దగ్గర నుండే జగన్ జనంతో నేరుగా మమేకం అవ్వడం తగ్గించారనే విమర్శలు ఉన్నాయి. ఉన్నాయి. ఇప్పుడు ఓడిపోయిన తర్వాత కూడా అదే ధోరణి కొనసాగించడం రాజకీయంగా ఆత్మహత్యాసదృశ్యమేనన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఒకప్పుడు ఓదార్పు యాత్ర పేరుతో ఊరూరా తిరిగిన జగన్, ఇప్పుడు అదే ప్రజలు కష్టాల్లో ఉంటే వెళ్లడానికి వెనకాడుతుండటం ఆయన ఇమేజ్‌ను దెబ్బతీస్తోంది. అయితే జగన్ మూడేళ్ల పాటు ప్రజా సమస్యలను పట్టించుకోకూడదని..చివరి రెండేళ్లు పాదయాత్ర చేస్తారు కాబట్టి అంతా కవర్ అయిపోతుదని పార్టీ వ్యూహకర్తలు అంచనా వేస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రజలు ఆయన మూడేళ్లు ఏం చేశారన్నది మర్చిపోతారని. చివరి రెండేళ్ల పోరాటంతోనే ఓట్లేస్తారని అంటున్నారు.

# తెలంగాణలో సహకార క్లబ్‌లు

వరంగల్, మార్చి 7 (వార్త వేదిక సూర్య):

సహకార వ్యవస్థపై యువతలో అవగాహన పెంచే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా ఒక వినూత్న కార్యక్రమానికి అడుగులు వేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలల్లో విద్యావ్యవస్థతో అనుసంధానంగా ప్రత్యేకంగా 'సహకార క్లబ్‌లను' ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాబోయే వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు ఈ రంగంపై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించేందుకు సహకార శాఖ సన్నాహాలు ముమ్మరం చేసింది.ప్రస్తుతంరాష్ట్రంలో వ్యవసాయ, చేనేత, మత్స్య, గృహ నిర్మాణ, పారిశ్రామిక, ఉద్యోగ తదితర రంగాల్లో కలుపుకుని దాదాపు 52 వేలకు పైగా సహకార సంఘాలు సేవలు అందిస్తున్నాయి. కొత్తవాటి ఏర్పాటు కోసం నిత్యం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ సొసైటీల నిర్వహణ, ప్రభుత్వ రాయితీలు, చట్టపరమైన నిబంధనలపై చాలామంది నిర్వాహకులకు సరైన అవగాహన ఉండటం లేదు. దీనివల్ల నిర్వహణలో ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ లోటును భర్తీ చేసి, భవిష్యత్తులో సహకార సంఘాలను అత్యంత సమర్థవంతంగా నడిపే నాయకత్వాన్ని, అవగాహన ఉన్న పౌరులను విద్యార్థి దశ నుంచే తయారు చేయాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం అమలు కోసం సహకార శాఖ ఉన్నతాధికారులు త్వరలోనే అన్ని వర్సిటీలు, డిగ్రీ కాలేజీల యాజమాన్యాలకు అధికారిక మార్గదర్శకాలతో లేఖలు రాయనున్నారు. ప్రతి కళాశాల నుంచి చదువు పట్ల ఆసక్తి ఉన్న 100 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఈ క్లబ్‌లను స్థాపిస్తారు (చివరి సంవత్సరం విద్యార్థులకు ఇందులో మినహాయింపు ఉంటుంది). ఎంపికైన వారికి వేసవి సెలవుల్లో నెల రోజుల పాటు నిపుణులైన అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు, వీడియోల ద్వారా సహకార వ్యవస్థ విశిష్టత, సేవలపై సమగ్రంగా బోధిస్తారు. విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ కోసం.. ఆదర్శవంతంగా నడుస్తున్న రాష్ట్ర సహకార బ్యాంకు, విజయ డెయిరీ, ములకనూర్ సొసైటీల సందర్శనకు నేరుగా తీసుకెళ్తారు. ఈ నెల రోజుల శిక్షణకు క్రమం తప్పకుండా హాజరైన విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థిక భృతి (స్టైపెండ్) కూడా అందజేయనుంది.

# గృహోపకరణాల మరమ్మతులలో ఆమె అద్భుతం

- పురుషుల ధీటుగా 35 ఏళ్లుగా ఎలక్ట్రిక్ మరమ్మతులలో రాణిస్తున్న జ్యోతి
- పలువురు అభినందనలు.
- అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా "వార్త వేదిక సూర్య "దినపత్రికలో ప్రత్యేక కథనం

మోత్కూరు, మార్చి 07 (వార్త వేదిక సూర్య ): మోత్కూరు పట్టణానికి చెందిన సూరోజు జ్యోతి తన చిన్నతనం నుంచే ఉద్యోగ అవకాశాలు కోసం ఎదురు చూడకుండా తాను అనుకున్నదే తడవుగా స్వంతంగా ఏదైనా స్వతగా నేర్చుకొని తన కాళ్ళపై తాను నిలబడేలా అనుకుంది. జ్యోతి ఇంటర్మీడియట్ చదువు పూర్తి కా గానే కృష్ణచారి తో వివాహం జరిగింది. ఇద్దరు పిల్ల లు జన్మించాక గృహిణిగా ఖాళీగా ఉండొద్దని తన భర్త కు ఉన్నట్టువంటి ఓ చిన్న ఎలక్ట్రిక్ షాప్ లో ప్రతిరోజు గృహప కరణాల మరమ్మతులను గమనించి, తాను కూ డా నెమ్మదిగా నేర్చుకుంది. తాను గృహోపకరణ నే ర్చుకున్న కొద్దిరోజులకే తన భర్తకు సింగిల్ విండో బ్యాంక్ లో ఉద్యోగం వచ్చింది. ఈ క్రమంలో తాను నేర్చుకున్న వృత్తిని వదిలి పెట్టకుండా భర్తకు ఉద్యోగం ఉన్నప్పటికీ తన షాపును నెమ్మదిగా విస్తరించింది. తన కుమారులలో పెద్దవాడైన హరి పేరుతో ఎలక్ట్రిక్ షాప్ నడిపిస్తుంది. 35 ఏళ్లుగా గృహోపకరణ మరమ్మతులలో మగ పురుషుల ధీటుగా రాణిస్తుంది. ఈ మరమ్మతులలో ప్రధానంగా ఫ్యాన్లు,కూలర్లు, మిక్సీ , గ్రైండర్లు చేస్తుంది. ఆమె స్ఫూర్తిని గమనించి కోయంబత్తూరు కు చెందిన ప్రముఖ సంస్థ ఉష కంపెనీ స్వయంగా మోత్కూరుకు వచ్చి ఆమె పనితీరు గమనించి అవార్డుతో సన్మాని ంచారు. దేశస్థాయిలో ఉషా కంపెనీ వారు ముద్రించే సావనీర్ లో జ్యోతి చేసే పనులను విశేషాలను ముద్రి ంచడం విశేషం. అదేవిధంగా కాంప్టన్ సంస్థ వారు కూడా ఆమెను సన్మానించారు. తాను రోజుకు 2000



రూపాయలు సంపాదిస్తున్నాని. తన భర్త తోడ్పాటు పా టు తనకు వచ్చే ఆదాయంతో తన పిల్లలలో పెద్ద కు మారుడు ఎంటెక్ పూర్తి చేసుకొని ఓ ప్రైవేట్ బ్యాంక్ లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గా పనిచేస్తుండగా చి



న్న కుమారుడు ఎంటెక్ పూర్తి చేసుకొని హైదరాబాద్ లో స్టాఫ్ వేర్ ఉద్యోగం చేస్తున్నారని జ్యోతి పేర్కొన్నారు. తన కుమారులు ఉన్నత స్థాయికి ఎదగడం పట్ల జ్యోతి ఆనందం వ్యక్తం చేశారు.

## తొంట భాస్కర్ ఆకాల మృతి పట్ల బారాస జిల్లా అధ్యక్షుడు సంతాపం



మోత్కూరు, మార్చి 07 (వార్తా వేదిక సూర్య ): మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన తొంట భాస్కర్ శనివారం ఆకాల మృతిచెందారు. ఆయన ఆకాల మృతి పట్ల భారాస జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర అయిల్ ఫెడ్ మాజీ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించి 2500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ సర్పంచ్ ఎలుగు శోభ సోమయ్య, బారాస గ్రామ శాఖ అధ్యక్షులు బండి వెంకటేష్, మాజీ రైతు కోఆర్డినేటర్ ఏలుగు సత్తయ్య, మది సింగిల్ విండో డైరెక్టర్లు దేవ సరి రాములు, దేవసరి ఎల్లయ్య, ఓర్సు బిక్షం ,మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాలామృతం సద్వినియోగం చేసుకోవాలి



మోత్కూరు, మార్చి 07 ,(వార్త వేదిక సూర్య ): అంగన్వాడి కేంద్రాలను పోషక విలువలతో లభించే బాలామృతం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సదర్శాపురం ఉప సర్పంచ్ తీగల వినోద్ కోరారు. శనివారం మండలంలోని సదర్శాపురం గ్రామంలో అంగన్వాడి సెంటర్ ఆరోగ్య పోషక, ఆహార దినోత్సవం, అక్షరాభ్యాసం. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ బరువు ఉన్న పిల్లల కోసం అంగన్వాడి సెంటర్లలో ప్రత్యేక పోషకాహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. బాలింతలు రోజు ఆరోగ్య లక్ష్మి కార్యక్రమానికి క్రమం తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్ వర్రె ఉమా , ఏఎన్ఎం లు సంధ్యారాణి, అంజమ్మ, ఆశ వర్కర్లు అన్నపూర్ణ, వార్డు సభ్యులు శ్రీశైలం, సతీష్, సుజాత, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## డోన్ బోస్కో హై స్కూల్ లో ఘనంగా మహిళా దినోత్సవం




రామన్నపేట, మార్చి 7 (వార్తా వేదిక సూర్య) :రామన్నపేట పట్టణ కేంద్రంలోని డోన్ బోస్కో హైస్కూల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. మహిళ టీచర్లు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, హిరన్మయి, సుజాత, సునీత, మహాలక్ష్మి, సుమ ,జువేరియా, మాధవి, శ్రీలత, అశ్విని ,రేష్మ , సబిత , అండాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలిమినేటి మాధవ రెడ్డి 26 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



ఆత్మకూరు (ఎం), మార్చి 07 (వార్త వేదిక సూర్య) : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హోమ్ శాఖ మంత్రి ఎలిమినేటి మాధవ రెడ్డి 26 వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు మెయిన్ రోడ్డు వద్ద మాధవ రెడ్డి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు ప్రతికంఠం పూర్ణచంద్రరాజు మోదుగుంట గ్రామం సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మా రెడ్డి మామిడి సాంబారెడ్డి అంజయ్య మాధవరెడ్డి అభిమానుల టిడిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పార్థుహ దేహం వద్ద నివాళులు అర్పించిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట మార్చి 7 వార్తా వేదిక సూర్య :మండలం వంగపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ 12వ వార్డు నెంబర్ యడవల్లి అశోక్ తండ్రి చిన్నస్వామి గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించిన విషయం తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రభుత్వం విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే



గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వంగపల్లి గ్రామానికి వెళ్లి చిన్నస్వామి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. చిన్నస్వామి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ శైలజకు ఆత్మీయ సన్మానం




మోత్కూరు, మార్చి 07 (.వార్త వేదిక సూర్య): అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ దబ్బేటి శైలజను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవింద నాయుడు, ఆధ్వర్యంలో ఆ పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలి



మోత్కూరు, మార్చి 07 (వార్త వేదిక సూర్య ),: విద్యార్థులు బ్రహ్మ శిక్షణతో ఎదిగినప్పుడే ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చని మండలంలోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం అన్నారు. శనివారం ఆ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రిగా పి దుర్గాప్రసాద్, కలెక్టర్ గా ఝాన్సీ ఆర్ జె డి గా రామ్ చరణ్, డి ఈ ఓ గా వక్షిత,సర్పంచ్ గా నందు శ్రీ, ప్రధానోపాధ్యాయులుగా దీక్షిత విద్యార్థులు తమ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు నర్మదా, వీరయ్య, ఆనందకుమార్, నాగరాజు, శ్రీనివాస్, సైదులు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ కేంద్రంలో మహిళా దినోత్సవం





చౌటుప్పల్, మార్చి 07 (.వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ లో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో అంత ర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహి ంచారు. ఉచితంగా కుట్టు శిక్షణ ఇస్తున్న శిక్షణ కేంద్రం శిక్షకురాలు (మాస్టర్) రుద్ర భారతిని శాలువాతో సన్మానించారు. శిక్షణ పొందుతున్న మహిళలంతా కలిసి కేకు కోశారు. ఆటపాటలతో సందడి చేశారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

రామన్నపేట, మార్చి 7 ( వార్త వేదిక సూర్య ): ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మహిళా సాధికారత కమిటీ కోఆర్డినేటర్ డా. జి. సునీత మరియు చీరా కోఆర్డినేటర్ ఎం. అనిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫ్. రహత్ ఖానం అధ్యక్షత వహి ంచారు. మహిళల సాధికారత, సమాన హక్కులు మరియు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు విద్య, ఉద్యోగం మరియు నాయకత్వ రంగాలలో ముందుకు సాగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. మహిళల అభివృద్ధి మరియు సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులను స్టాఫ్ క్లబ్ తరఫున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. పి. వెంకటేశ్వరరావు మరియు అధ్యాపకులు డా. కృష్ణ



కౌండిన్య, డా. లక్ష్మీ నీలిమ, డా. వెంకటేశ్వర్లు, డా. కిషన్, డా. శ్రీనివాస్, డా. బ్రహ్మం, డా. రత్నమంజుల, నరేష్, రాధిక, రవి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నిషేధిత జాబితాలో ఉన్న ఇండ్లను రెగ్యులరైజ్ చెయ్యని ఎడల ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంటిని ముట్టడిస్తాం

- టిఆర్ఎస్ పట్టణ పార్టీ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి

యాదగిరిగుట్ట , మార్చి 07 (వార్త వేదిక సూర్య ): పట్టణంలో మున్సిపల్ పరిధిలోగల ఇందిరా కాలనీ బీసీ కాలనీ యాదగిరిపల్లి జంగాల కాలనీ మరియు యాదగిరిపల్లి బీసీ కాలనీ లోగల సుమారు 762 ఇళ్ళను నిషేధిత జాబితాలో చేర్చి నిరుపేద కుటుంబాలను ఇబ్బంది పెడుతున విధానాలకు నిరసనగా ఈరోజు యాదగిరిగుట్ట తహసిల్దార్ ఆఫీసు ముందు బీఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచి రెండు సమస్తరులు గడుస్తున పేద ప్రజలకు ఏమి వర్గ పెటలేదు అని హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్లను కూల్చడం తప్ప పేద ప్రజలకు ఏమి చేయలేదుఅని ఆరోపించారు. ఖమ్మం తరహాలో ఇక్కడి పేద ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసం చేయాలని చూస్తున్నారని అయినా అన్నారు. ఇప్పటి కైనా నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్లను పది రోజుల వెవధిలో రెగ్యులగారిస్ చేసి కాంగ్రెస్ పార్టీ నిజాయితీ చాటుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో 762 ఇళ్ల బాధితులతో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇల్లును ముట్టడిస్తం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అరె శ్రీధర్ యూత్ అధ్యక్షులు ముక్రెల



సతీష్ , సతీష్ భాట్, సరషి రాజేష్, రకాల రాజు, మాటూరి బాలయ్య, కంసాని స్వామి, చిరంజీవి, సర్దార్, మోతె బాల్ నరసింహ, మిట్ట వెంకటేశ్, దాసరి బాల గురువేయ వీరి తో పాటు ఇళ్ల బాధితులు దుర్గ పతి కృషి, మిట్ట బాలరామ్, మచ్చ సామేయా మిట్ట లక్ష్మి నారాయణ, నాగపురి శ్రీను గౌట్ ఆంజనేయులు తదితరులు పాలకొనరు.

## సహజ వనరులను వినియోగించాలి

- రిటైర్డ్ శాస్త్రవేత్త నర్సింహ్మా రెడ్డి

మోత్కూరు, మార్చి 07 (వార్త వేదిక సూర్య ): వ్యవసాయానికి సహజ వనరులను వినియోగించినట్లయితే పంటలో వచ్చే పురుగులు, వ్యాధులను నియంత్రించ వచ్చని రిటైర్డ్ శాస్త్రవేత్త నర్సింహ్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పాలడుగు గ్రామంలో రైతులకు ఆత్మ కార్యక్రమం ద్వారా





ఉచిత శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల వ్యవసాయ అధికారి వర్ధమాన్ కీర్తి, విస్తరణ అధికారులు గోపీనాథ్ సింహప్రసాద్ మాట్లాడుతూ పంట దిగుబడిని పెంచడానికి కోసం (ఫార్మ్ యాడ్ మ్యానుర్) ఎఫ్ వై.ఎం.వినియోగం ఫాస్పరస్, శాల్యూబిలైజింగ్ బ్యాక్టీరియా ఉపయోగం ద్వారా మొక్కల వేర్లను బలపరచడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ అంతటి భగవంత్ , కమ్మలూటి రిసోర్స్ పర్సన్ లు ముక్కాముల స్వాతి, కొంగరి స్వాతి లతో పాటు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పొడిచేడులో స్వపరిపాలన దినోత్సవం

మోత్కూరు, మార్చి 07 (వార్తా వేదిక సూర్య ) : మండలంలోని పొడిచేడు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ జిట్ట సైదులు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



## మాధవరెడ్డి సేవలు మరువలేనివి

- మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

చౌటుప్పల్ మార్చి 7 వార్తా వేదిక సూర్య: స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి ప్రజలు మరువలేని గాని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మౌలా పావని రమేష్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన వర్ధంతి సందర్భంగా బస్టాండ్ వద్ద విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం చైర్మన్ కావాలని రమేష్ గౌడ్ మాట్లాడుతూ భువనగిరిని అభివృద్ధి చేసిన ఘనత మాధవరెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా జీవితంలో ప్రజలకు అందుబాటు నుండి గ్రామాలలో చౌటుప్పల ప్రాంతాన్ని కూడా అభివృద్ధిలో ముందంజ ఉంచిన కార్య దీక్షలు వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బడుగు లక్ష్మయ్య,చౌటుప్పల మున్సిపల్ కౌన్సిలర్లు పిల్లలమర్రి మధుసూదన్, ఎండి అను బాయి కొసనం రాకేష్ రెడ్డి, ఒడుగు జ్యోతి రమేష్ టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి వ ర్కాల వెంకటేష్ గౌడ్, సామిడి రాఘవ రెడ్డి, తడక కోటేశ్వర్ యాట వెంకటేశం పాశం రఘుపతి గోవిందా చారి గోశిక పాండు చెరుకు అశోక్ గౌడ్ , పబ్బు శ్రీనివాస్ దాచేపల్లి శ్రీమన్నారాయణ అంతటి కిష్టయ్య శవగోని వెంకటేశం చిన్న



కొండూరు ఐలయ్య ధర్మోజి గూడెం గుర్రం యాదగిరి నేలపట్ల గుర్రం నరసింహ శబగోని వెంకటేశం వివిధ



పార్టీల నాయకులు మాజీ ఎంపీపీ వెలగ రాజశేఖర్ రెడ్డి సింగల్ విండో వైస్ చైర్మన్ అంజయ్య గౌడ్ బిజెపి నాయకులు కంది లక్ష్మారెడ్డి నల్ల గణేష్ రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే శామ్యూల్



(యాదాద్రి భువనగిరి బ్యూరో), మార్చి 7 వార్తా వేదిక సూర్య : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర మున్సిపల్ చైర్మన్గా ఇటీవల ఎన్నికైన శ్రీమతి తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్లను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ శనివారం నాడు నల్లగొండ జిల్లా కేంద్రంలో శాలువా కప్పి సన్మానించి అభినందించారు. భువనగిరి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి పార్టీని పటిష్ట పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ నెంబర్ తంగేళ్లపల్లి రవికుమార్, కౌన్సిలర్ పద్యాల వెంకటేష్, భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెర్ల యాదగిరి పాల్గొన్నారు.

## ఐఐటీహెచ్ లో విజయవంతంగా ముగిసిన ఎన్ హెచ్ సీ ఎక్స్ హ్యాకథన్






సంగారెడ్డి, మార్చి 7 వార్తా వేదిక సూర్య : కంది ఐఐటీ హైదరాబాద్లో నిర్వహించిన ఎన్ హెచ్ సీఎక్స్ హ్యాకథాన్ విజయవంతంగా ముగిసింది. దేశ ఆరోగ్య బీమా క్లెయిమ్ వ్యవస్థను వేగవంతం, పారదర్శకం చేసే లక్ష్యం తో జరిగిన ఈ పోటీలో స్టార్టప్లు, నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 5 కీలక సమస్యలపై 112 ప్రాజెక్టులు సమర్పించారు. ఆరోగ్య రంగంలో వినూత్న సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేసేందుకు ఈ వేదిక దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## కరాటే క్రీడాకారులకు బెల్టుల ప్రధానోత్సవం



మోత్కూరు, మార్చి 07 (వార్త వేదిక సూర్య ): కరాటే నేర్చుకోవడం వలన క్రమశిక్షణ దేహధారుఢ్యం కలుగుతుందని కరాటే గ్రాండ్ మాస్టర్ పి బాలరాజు అన్నారు.గత రెండు రోజులుగా. స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాల ఆవరణంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్టులు నిర్వహించారు.అనంతరం గ్రేడింగ్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం కరాటే బెల్టులు ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిల తల్లిదండ్రులు కరాటే క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ వహించి మార్షల్ ఆర్ట్స్ లో పంపించాలని తద్వారా ఆయా విద్యార్థినీలకు బంగారు భవిష్యత్తుకు పునాది వేసిన వారవుతారని పేర్కొన్నారు .ఈ క్రీడల ద్వారా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని తెలిపారు అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్.ఓ. యాదమ్మ మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వలన ఆత్మ రక్షణ చేసుకోవచ్చని ఫిజికల్ గా మెంటల్ గా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కరాటే బెల్ట్ లు సాధించిన విద్యార్థులను కరాటే గ్రాండ్ మాస్టర్ బాలరాజు , సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్,. పి.ఈ.టి జ్ఞానసుందరి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఇన్స్ట్రక్టర్ ఎన్.సాక్షి ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి



మోత్కూరు, మార్చి 07(వార్త వేదిక సూర్య ): మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలల్లో సాధికారిత సాధించాలని అప్పుడే సమాజంలో లింగ వివక్షత నిర్మూలించ బడుతుందని మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ, , మున్సిపల్ ఎన్నికల్లో మహిళలు అధిక శాతం ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్నారని,మహిళ సాధికారితకు ఇందుకు నిదర్శనమన్నారు. భవిష్యత్ లో కూడా మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీసీ చైర్మెన్ దబ్బేటి శైలజ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి-ప్రణాళిక పకడ్బందీగా అమలు చేస్తాం

▶▶ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి





(యాదాద్రి భువనగిరి బ్యూరో), మార్చి 7 వార్త వేదిక సూర్య : ప్రజాపాలన ప్రగతి – ప్రణాళిక జిల్లా లో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.శనివారం నల్గొండ జిల్లా ఉదయాదిత్య భవన్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులకు సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో అన్ని మున్సిపాలిటీలు, గ్రామ స్థాయి,మండలస్థాయి,నియోజక వర్గ, జిల్లా స్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరిగిందని తెలిపారు.మున్సిపాలిటీ, గ్రామప ంచా యతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, ప్రభుత్వ కార్యాలయాలలో, మున్సిపాలిటీ,మండలం లో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ చేరేలా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని, అలానే ధాన్యం కొనుగోలు సీజన్ కూడా మొదలు అవుతున్నందున సజావుగా జరిగేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఇటీవల కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్స్, కార్పొరేటర్లు సర్పంచులను ఈ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేసేందుకు వారికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం తో పని చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ డివిజన్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి,జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,వివిధ జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన మామిడాల పౌండేషన్ చైర్మన్



(యాదాద్రి భువనగిరి బ్యూరో), మార్చి 7 వార్తా వేదిక సూర్య మామిడాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉగాది పర్వదిన తెలుగు నూతన సంవత్సర సందర్భంగా ఈనెల 15వ తేదీ ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కవి సమ్మేళనం, ఉగాది పురస్కారాల కార్యక్రమం జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ నిర్వా హకులు మామిడాల చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమం భువనగిరి మున్సిపల్ పరిధిలోని రాయగిరి రాధాకృష్ణ ఏసీ ఫంక్షన్ హాల్ లో నిర్వహి స్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని శనివారం నాడు వారి ఇంట్లో కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు. వారితో పాటు స్థానిక మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ లను కూడా ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారిలో చంద్రశేఖర్ తో పాటు ఫౌండేషన్ గౌరవ సలహాదారులు రిటైర్డ్ ఆర్టీసీ డి ఎం రామాంజనేయులు ఉన్నారు.

## దేశ పురోబివృద్ధిలో మహిళల పాత్ర కీలకం



మోత్కూరు, మార్చి 07 (వార్తా వేదిక సూర్య ): దేశ పురోగభివృద్ధిలో మహిళల పాత్ర అమోఘమైనదని మండలంలోని పాలడుగు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ మిడిదొడ్డి శైలజ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పాలడుగు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వివిధ రంగాలలో సేవలందించిన 22 మంది మహిళ ఘనులకు ఆత్మీయ సన్మానం చేశారు. పాఠశాల శుభ్రపరచుట. 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికల అమలులో భాగంగా స్థానిక సర్పంచ్ ఇంతటి భగవంత్, ఎంపీఓ జనార్ధన్ రెడ్డి, పాఠశాల చైర్మన్ శైలజ, ప్రధానోపాధ్యాయులు కమలాకర్ రెడ్డి పాఠశాల మైదానాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా వార్డు సభ్యులు, ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు జహీరాబాద్‌లో మహిళలకు ఉచిత క్యాన్సర్ ఆరోగ్య శిబిరం



సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి, మార్చి 7 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు అనగా మార్చి 8 ఆదివారం రోజున జహీరాబాద్లో మహిళల కోసం భారీ ఉచిత ఆరోగ్య మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఫ్యూయెలింగ్ గ్రోత్ ఫౌండేషన్ ఫౌండర్, ట్రస్టీ పైలెట్ బాబి అజ్మీరా ఒక ప్రకటనలో తెలిపారు.స్టార్ హాస్పిటల్స్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిబిరం జహీరాబాద్లోని పాస్తాపూర్ రోడ్డులో గల డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ స్కూల్/జూనియర్ కాలేజీలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు కొనసాగుతుంది.

**శిబిరం ప్రత్యేకతలు:**

ముందస్తు గుర్తింపు: రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చు.ఉచిత సేవలు: అనుభవజ్ఞులైన స్టార్ హాస్పిటల్ వైద్యులచే ఉచిత సంప్రదింపులు మరియు వెల్నెస్ స్క్రీనింగ్ నిర్వహించబడును.ఎవరు హాజరుకావచ్చు: 40 నుండి 65 ఏళ్ల లోపు వయస్సు గల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ముఖ్య గమనిక:**

స్క్రీనింగ్ చేయించుకోవాలనుకునే వారు తమ పాత మెడికల్ రిపోర్టులు (ఉంటే) వెంట తీసుకురావాలి. శిబిరంలో ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఇతర వివరాల కోసం మరియు ముందస్తు రిజిస్ట్రేషన్ కోసం 94900 59175 నంబర్‌ను సంప్రదించగలరు.

మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, ఈ ఉచిత శిబిరాన్ని జయప్రదం చేయాలని ఫ్యూయెలింగ్ గ్రోత్ ఫౌండేషన్, స్టార్ హాస్పిటల్స్ బృందం కోరారు.

## సర్వేపల్లిలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో పాల్గొన్న సర్పంచ్ ఉపేందర్ రెడ్డి




ఆత్మకూరు (ఎం), మార్చి 07 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులప్రోగ్రామ్ లొ భాగంగా సర్వేపల్లి గ్రామం లొ ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ కేంద్రం లను, రోడ్డులు, మురికి కాలువలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మండల సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ప్రోగ్రామ్ వలన గ్రామాలు పరిశుభ్రతగా వుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలొ మండలం పంచాయతీ ఆఫీసర్ శ్యామ్, పంచాయతి కార్యదర్శి ఇంజ నరేష్, ఉపసర్పంచ్ ఆశబోయిన వెంకటేష్, మచ్చ రాజు, పంది మహేష్, కొమ్ము స్వామి, మల్లెల సిద్దులు, గ్రామ పంచాయతి సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముషిపట్ల -మోత్కూరు రోడ్డు మరమ్మత్తులను వెంటనే చేపట్టాలి

- సిపిఎం డిమాండ్



మోత్కూరు, మార్చి 07 (వార్త వేదిక సూర్య ): మండలంలోని దత్తప్పగూడెం నుండి ముషిపట్ల,అరేగూడెం గ్రామాల మీదుగా మోత్కూరు వరకు కంకర తేలి ప్రమాదకరంగా ఉన్న రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ముషిపట్ల అరేగూడెం మధ్య రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దత్తప్పగూడెం నుండి ముషీపట్ల, అరేగూడెం గ్రామాల నుండి ప్రతి నిత్యం ప్రజలు వివిధ పనుల కోసం మోత్కూరు మండల కేంద్రానికి వెళ్తున్నా క్రమంలో రోడ్డు అధ్వానంగా ఉండి పూర్తిగా కంకరతేలి ప్రమాధకరంగా మారడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఈ దారి గుండా వెళ్లాలంటే ప్రజలు ప్రాణాలను అరచేతులల్లో పెట్టుకొని వెళ్ళాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ రోడ్ల సమస్యను గతంలో ఉన్నతాధికారులకు పలుమార్లు దృష్టికి తీసుకెళ్లినా నేటికీ పరిష్కారం నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని, లేని యెడల సిపిఎం పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం ముషీపట్ల శాఖ కార్యదర్శి పాటి శ్రీనివాస రెడ్డి, మండల కమిటీ సభ్యులు భువనగిరి యాదయ్య, వెండి యాదగిరి, కొంపల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలి

▶▶ సిఐటియు



వలిగొండ, మార్చి 7వార్తా వేదిక సూర్య): ఈనెల 2 న రాష్ట్ర ప్రభుత్వంపంచాయితీ కార్మికుల వేతనాలు 15ఫైనాన్స్, రాష్ట్ర ఫైనాన్స్, జనరల్ ఫౌండ్ నుండీ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సర్కులర్ ని వెంటనే వెనుకకు తీసుకోవాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పైలగణపతి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో కి వచ్చిన కార్మికులు కు ఇచ్చే 9500రూ పాయలవేతనం నెలలు తరబడి చెలించక పోవడం తో సీఐటీయూ గా ఆందోళన –పోరాటాలు చేయడం వల్ల స్వయనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పంచాయతీ కార్మికుల వేతనాలు ఇవ్వడానికి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చేపడతామని, పంచాయతి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి నుండి నేరుగా ప్రభుత్వమే కార్మికుల అకౌంట్లో వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఆ సందర్భంలో కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు 160 కోట్లు కూడా రిలీజ్ చేయడం జరిగింది ఆ పద్ధతిలోని వేతనాలు చెల్లించడం జరిగింది. తరువాత బ్యాంకు ద్వారా వేతనాలు చెల్లిస్తామని కార్మికుల యొక్క పాన్ కార్డులు ఆధార్ కార్డులు బ్యాంకు వివరాలు సేకరించారు. కానీ బ్యాంకు ద్వారా చెల్లించలేదు నేరుగా టి ఎస్ బి పాస్ ద్వారా నేరుగా కార్మికుల వ్యక్తిగత ఖాతాలో జమ చేస్తూ 150 కోట్లు విడుదల చేయడం జరిగింది. స్థానిక సంస్థలు గ్రామపంచాయతీ మున్సిపల్ ఎన్నికలు పూర్తికాగానే పంచాయతీ కార్మికుల వేతనాలు భద్రతను కాలరాస్తూ 15 ఆర్థిక సంఘం నుండి స్టేట్ ఫైనాన్స్ నుండి కానీ లేదా పంచాయతీ ఇతర ఆధార నుండి కార్మికుల వేతనాలు చెల్లించాలని నిర్ణయిస్తూ 2026 మార్చి రెండో తేదీన రాష్ట్ర ప్రభుత్వం సర్కులర్ జారీ చేసింది దీని వెంటనే తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం 51 జీవో సంబంధించిన ప్రజల ను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కొండే నరసింహ, కుర్తి రాములు ,లింగస్వామి, సురేష్ ,పావురాల శీను, సాలయ్య, యాదయ్య, యాదమ్మ ,సంతోషాలు, రాములమ్మ, స్వామి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **EmailId:Vaarthavedhikasurya2025 gmail.com**